



8

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు 'ఆట'.. భళా అనిపించిన 'పాట'

■ లెజిస్లేటర్స్ కల్చరల్ మీట్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే అదిరిపోయే స్టెప్పులు

■ ముగింపు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ ■ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసలు


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 31 మార్చి 2026 | ■ 16 పేజీలు






వివరాలు 12వ పేజీలో..


■ పేదింటి ఆడపిల్లల ఆశలపై అధికారుల నిర్లక్ష్యపు నీళ్లు!

■ లబ్ధిదారులకు చుక్కలు చూపించిన 'కళ్యాణలక్ష్మి' చెక్కులు!

■ అందాల్సిన 'సాయం'.. మిగిల్చిన 'అన్యాయం'!

■ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇచ్చినప్పుడే కాలం చెల్లిన చెక్కులు

■ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా కనికరించని వైనం.

■ చెక్కు ఇవ్వగానే సరిపోదు...

■ బ్యాంకులో చెల్లితేనే కదా కడుపు నిండేది!

■ పంపిణీ చేసిన రెండు రోజులకే కాలం చెల్లిన చెక్కులు

■ బ్యాంకుల్లో చెల్లవని తేల్చిచెప్పిన అధికారులు..

■ 20 రోజులు గడిచినా పరిష్కారం చూపని వైనం..

■ కాలం చెల్లిన చెక్కులను ఆర్డీఓ కార్యాలయానికి పంపాం..

■ త్వరలోనే తేదీ మార్చి లబ్ధిదారులకు కొత్త చెక్కులు అందజేస్తామంటున్న రెవెన్యూ యంత్రాంగం..

# కళ్యాణలక్ష్మి.. కన్నీటి లక్ష్మి!

## అప్పుల బాధలో లబ్ధిదారులు

'కూతురి పెళ్లి కోసం చేసిన అప్పుల భారం ఒకవైపు.. ఆ భారాన్ని ప్రభుత్వం ఇచ్చే 'కళ్యాణలక్ష్మి' తీరుస్తుందన్న ఆశ మరోవైపు. ఆ ఆశలే పెట్టుకుని, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందిన చెక్కును కళ్లకద్దుకుని ఇంటికి తీసుకెళ్లారు ఆ పేద తల్లిదండ్రులు. ఆ ఒక్క కాగితం ముక్క తమ కష్టాలన్నింటినీ తీరుస్తుందని భావించారు. కానీ, తీరా బ్యాంకు మెట్లు ఎక్కాక తెలిసింది.. తాము ఆశగా పట్టుకున్న ఆ చెక్కుకు అసలు విలువ లేదని, అది కేవలం కాలం చెల్లిన కాగితం మాత్రమేనని! ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన ఆ కళ్లల్లో ఇప్పుడు ఆనందానికి బదులు కన్నీళ్లు మిగిలాయి. పేదింటి పెళ్లికి ఆసరాగా నిలవాల్సిన పథకం, అధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులకు శాపంగా మారింది. కళ్యాణలక్ష్మి అంటే కేవలం ఒక చెక్కు మాత్రమే కాదు.. అది ఒక పేద కుటుంబం పరువు, 20 రోజులుగా అధికారులు కాలయాపన చేయడం సమంజసం కాదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఆరు కుటుంబాలకు వెంటనే కొత్త చెక్కులు అందేలా చూడాలని 'ప్రభాత సమాచారం' కోరుతోంది.





11

## గురుకుల విద్యార్థిని మృతిపై విచారణ

### ఇద్దరు ఉపాధ్యాయుల తొలగింపు

■ విధుల్లో నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరించిన ఇద్దరిపై జోనల్ అధికారి వేటు..

■ కలెక్టర్‌కు నివేదిక సమర్పణ ■ గడ్డిమందు ఎలా వచ్చిందనే దానిపై వీడని మిస్టరీ

■ గురుకుల పాఠశాలలో వరుస ఘటనలతో ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

చదువుకుని తమ కష్టాలను తీరుస్తుందని ఆశగా పంపిన కన్నవారికి, గురుకుల పాఠశాల కన్నీటిని మిగిల్చింది. చెన్నూర్‌లోని గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని శ్రీహిందూ మృతి ఘటన పట్టణంలో కలకలం రేపింది. ఈ ఘటనపై కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి గిరిజ, మంచిర్యాల జిల్లా సమన్వయ అధికారి రామ కళ్యాణి క్షేత్రస్థాయి విచారణ జరిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థినులతో మాట్లాడి, నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఉపాధ్యాయులపై వేటు వేశారు.

### అవార్డులు అధికారుల కృషికి కొలమానాలు

■ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

■ నిర్మల్ జిల్లాకు రెండు 'స్కోచ్' అవార్డులు రావడం గర్వకారణం

■ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

■ పొనికివనం, అమ్మ రక్షిత కార్యక్రమాలపై ప్రశంసల జల్లు





7

## నకిలీ నోట్ల 'నిషా'.. సామాన్యుడికి దగా!

■ మంచిర్యాలలో దొంగనోట్ల చలామణి

■ లక్షెట్టిపేటలో ముఠా అరెస్ట్

■ ఆంధ్రా నుంచి వస్తున్న నకిలీ కరెన్సీ

■ గతంలో తయారీ కేంద్రం గుర్తింపు

■ తాజాగా రూ. 6 లక్షలు స్వాధీనం

■ టర్కీ కరెన్సీ నుంచి లోకల్ నోట్ల వరకు

మంచిర్యాల జిల్లాలో నకిలీ కరెన్సీ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఒకప్పుడు ఇక్కడే రహస్యంగా నోట్లు ముద్రించిన ముఠాలు, ఇప్పుడు పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మార్గంలో దొంగనోట్లను దిగుమతి చేసుకుంటున్నాయి. తాజాగా లక్షెట్టిపేట కేంద్రంగా సాగుతున్న భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించడంతో ఈ అక్రమ బాగోతం మరోసారి వెలుగులోకి వచ్చింది. సామాన్యుల కళ్లుగప్పి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో కేటుగాళ్లు పక్కా స్కెచ్‌తో మార్కెట్‌లో యథేచ్ఛగా నకిలీ నోట్లను చలామణి చేయడం ఆందోళన కలిగిస్తోంది.



డ్రైవర్ల కంటి వెలుగు ప్రయాణాల్లో

## భద్రతకు పోలీసుల భరోసా

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

■ అరైవ్ అలైవ్' ఉచిత కంటి వైద్య శిబిరం

■ 50 మందికి ఉచితంగా అద్దాల పంపిణీ

## అన్నదాతలకు గుడ్ న్యూస్

■ గడ్డి మందును నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం



# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందికి ప్రత్యేక విశ్రాంతి గది ప్రారంభం
- గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం
- రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- విపిఓ విధానంతో పటిష్ట నిఘా ఏర్పాటుకు ఆదేశం

**బజార్‌హత్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం):** మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. సోమవారం ఆయన బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పనితీరును మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు సిబ్బంది సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక విశ్రాంతి గదిని శాస్త్రోక్తంగా, వేద మంత్రోచ్చారణల మధ్య మహిళా కానిస్టేబుళ్ల చేత రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భద్రత మరియు రక్షణ చర్యలకు పోలీస్ యంత్రాంగం అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. మహిళా సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి, వారి ప్రాథమిక అవసరాల కోసం ఈ ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. షీ టీమ్స్ (రాష్ట్రవ ఎఘుఎం) ద్వారా 24 గంటల పాటు మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని, ఆపదలో ఉన్నవారు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మండలంలో చట్టవ్యతిరేక పనులకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. గంజాయి రహిత జిల్లా: జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. గుడుంబా తయారీ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమ రవాణా, మరియు పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. సిసి కెమెరాల ఏర్పాటు: 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా



ప్రతి గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసేలా గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, గ్రామాల్లో జరిగే ప్రతి కదలికపై పోలీసులు సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రోడ్డు భద్రతపై దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి. గురుస్వామి, బజార్‌హత్నూర్ ఎస్సై జి. సంజయ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లాలు చదివితే
# ఇంటికే వెలుగు

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఒక ఇంట్లో అమ్మ చదువుకుంటే, ఆ ఇంటి పిల్లల భవిష్యత్తు బంగారుమయంగా మారుతుంది అని బెల్లంపల్లి సర్పంచ్ మహేశ్వర్ అన్నారు. బెల్లంపల్లి మండల పరిధిలోని ఆకినపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అమ్మకు అక్షరమాల' పరీక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు అక్షరాస్యత సాధించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. చదువుపై ఆసక్తి ఉన్న మహిళలకు ప్రభుత్వం మరియు విద్యాశాఖ ద్వారా మరిన్ని అవకాశాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఉన్నత చదువులకు అవకాశం: అక్షరాస్యతపై ఆసక్తి ఉన్న మహిళలు భవిష్యత్తులో దూరవిద్య ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ వరకు చదువుకునే వెసులుబాటు ఉంటుందని ఆయన తెలిపారు. పరీక్షకు హాజరైన మహిళా అభ్యర్థులందరూ ఎటువంటి ఒత్తిడి లేకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను విద్యావంతులను చేసేందుకు ఐకేపీ నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఐకేపీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు పాల్గొన్నారు. అక్షరాలు నేర్చుకుని పరీక్ష రాస్తున్న మహిళల ఉత్సాహాన్ని చూసి పలువురు హర్షం వ్యక్తం చేశారు

# జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
భారత దేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు ప్రముఖ సంఘ సంస్కర్త డా. బాబూ జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 'డా. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ సాధన కమిటీ' ప్రతినిధులు సోమవారం మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. దేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన విశేష సేవలను స్మరించుకుంటూ, ఆయన గౌరవార్థం జిల్లా కేంద్రంలోని ఒక ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తగిన స్థలాన్ని కేటాయించాలని మేయర్ గారిని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మరియు దేశ రక్షణ, వ్యవసాయ రంగాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పాల్గొన్న ప్రతినిధులు ఈ కార్యక్రమంలో విగ్రహ సాధన కమిటీ సభ్యులు చంద్రగిరి నరేష్ దాసరి



విజయ్ సాగర్ కొంద్ర ఉదయ్ కిరణ్ కాశిపాక శంకర్ చిలుముల సాయి అశ్వంత్ భీమ్ నాయక్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన మేయర్, ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో చర్చించి, విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థల కేటాయింపు మరియు ఇతర అనుమతుల ప్రక్రియను త్వరలోనే పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ

**జన్నారం, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని మొర్రిగూడ ఎస్సీ కాలనీలో సోమవారం రోజు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఏప్రిల్ 14 రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మొర్రిగూడ గ్రామ సర్పంచ్ విజయం-లచ్చన్న, జన్నారం మండల అంబేద్కర్ సంగం అధ్యక్షులు భరత్ కుమార్, మాజీ జడ్పీటీసీ పంకజ, తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పిట్టా రాజారావు, కామెర రాజం మొర్రిగూడ గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు, యూత్ సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హమాలీల సమస్యలు పరిష్కరించాలి

## సంఘం అధ్యక్షులు రాజలింగు డిమాండ్

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న పౌరసరఫరాల శాఖ గోదాం హమాలీల సమస్యలను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని హమాలీ సంఘం అధ్యక్షులు రాజలింగు డిమాండ్ చేశారు. సోమవారం గోదాం ప్రాంగణంలో హమాలీ కార్మికులతో కలిసి నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై స్పష్టమైన హామీ కావాలని వారు కోరారు పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లను వెంటనే పెంచాలి. మితిమీరిన పని గంటల వల్ల కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని, పని వేళలను క్రమబద్ధీకరించాలని కోరారు. మౌలిక సదుపాయాలు గోదాం వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలైన సురక్షిత మంచినీరు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. బరువులు మోసే సమయంలో కార్మికులకు ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. కార్మికుల కష్టాలను, వారి న్యాయమైన డిమాండ్లను త్వరలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు రాజలింగు తెలిపారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- పోలీసుల పట్ల విశ్వాసం కలిగించాలి
- పోలీసు కార్యాలయంలో 28 ఫిర్యాదుల స్వీకరణ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రతి సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదులను కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారుల దయచేసి తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ పేరుగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి శాశ్వత పరిష్కారాలు చూపాలని, బాధితుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 28 ఫిర్యాదులను సేకరించడం జరిగింది. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, తదితర విషయాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గంజాయి, గుడుంబా, పేకాట, మాదకద్రవ్యాలు, ఎలాంటి వాటిపైన అయిన సమాచారం అందించవచ్చు. ఈ వాట్సాప్ నంబరు నేరుగా జిల్లా ఎస్పీ గారికి నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల



విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో
# సబ్ కలెక్టర్ పర్యటన

**తాండూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండలంని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సోమవారం సందర్శించారు. 2007లో పట్టాలు ఇచ్చినా.. రోడ్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమకు తక్షణమే న్యాయం చేయాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్.. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, సర్పంచ్ ఆకుల వెంకటేష్, తహశీల్దార్ జ్యోష్ణ, ఎంపిడివో శ్రీనివాస్, విద్యుత్ ఏఈ జాన్ ఆర్ ఐ ఏజజోద్దీన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం
- సమీకృత కార్యాలయాల భవనంలో అర్జీల స్వీకరణ
- కుల ధ్రువీకరణ, భూ సమస్యలపై వినతులు..
- నిర్లక్ష్యం వహించకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచన





**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ పట్టణానికి చెందిన దాసరి ప్రవీణ్ కుమార్, దాసరి రమేష్ లు తమ తాతల నుండి వస్తున్న పట్టా భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, ఈ పొరపాటును సవరించి తనకు పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. కిష్టంపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో నిజామాబాద్ నుండి జగదల్పూర్ జాతీయ రహదారి 63 లోని కిష్టంపేట, భీమారం మధ్యలో ఉన్న జోడు వాగులపై నూతన వంతెన నిర్మించాలని కోరారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తనకు గిఫ్ట్ దస్తావేజు, న్యాయస్థానం డిక్రీ ద్వారా సంక్రమించిన భూమి పట్టాను కొందరు అక్రమంగా రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం అశోక్ రోడ్డు కు చెందిన పాలకుర్తి రమాదేవి తన భర్త పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ తలండి స్వరూపారాణి తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన భీమనపల్లి రామచంద్రం తనకు చెన్నూర్ మండలం బాబురావుపేట గ్రామ శివారులో గల భూమి ఆన్ లైన్ భూభారతి నందు అసైన్డ్ భూమిగా చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2న హనుమాన్ జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో కొలువై ఉన్న పురాతన అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏప్రిల్ 2వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా భాగస్వామ్యంతోనే దేవాలయాల అభివృద్ధి ఈ ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి శ్రీనివాస్ మరియు 11వ వార్డు కౌన్సిలర్ గాలి సుమలత-శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడారు. "ఈ అభయాంజనేయ స్వామి ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ, ఇది భక్తులందరి ఆలయం. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలందరి భాగస్వామ్యం, సహకారం ఉన్నప్పుడే దేవాలయాల అభివృద్ధి సాధ్యమవుతుంది" అని వారు పేర్కొన్నారు. హనుమాన్ జయంతి వేడుకలకు బెల్లంపల్లి పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు. ఆధ్యాత్మిక చింతనతో నిర్వహించే ఈ ఉత్సవంలో అందరూ ఐక్యంగా పాల్గొని, ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సాదరంగా ఆహ్వానించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

## మంచిర్యాల మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల భర్తీకి నోటిఫికేషన్

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న కో-ఆప్షన్ సభ్యుల పదవుల భర్తీకి కసరత్తు ప్రారంభమైంది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ కో-ఆప్షన్ పదవుల కోసం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని కమిషనర్ తెలిపారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు మున్సిపల్ పరిపాలనలో అనుభవం మరియు సామాజిక సమీకరణాల ఆధారంగా మొత్తం ఐదుగురు సభ్యులను ఎంపిక చేయనున్నారు. మున్సిపల్ పరిపాలనలో విశేష అనుభవం ఉన్న ముగ్గురు సభ్యులను ఎంపిక చేస్తారు. వీరిలో ఒకరు తప్పనిసరిగా మహిళా ప్రతినిధి అయి ఉండాలి. అల్పసంఖ్యాక వర్గాల మైనారిటీనుంచి ఇద్దరు సభ్యులను ఎంపిక చేస్తారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**





**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణలో ఆదర్శం ముదిగుంట

## ప్రధాని మోదీ ప్రశంసల జల్లు

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
నీటి పొదుపు, భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా మంచిర్యాల జిల్లాలోని ఒక చిన్న గ్రామం చేస్తున్న కృషి దేశం దృష్టిని ఆకర్షించింది. జయపూర్ మండలం ముదిగుంట గ్రామస్తులు చేపట్టిన జల సంరక్షణ చర్యలను స్వయంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు భాగస్వామ్యం చేసుకుంటే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ గ్రామం నిరూపించిందని ఆయన కొనియాడారు. ప్రతి ఇంట్లోనూ ఇంకుడు గుంతే.. గ్రామ సర్పంచ్ రవికుమార్ నేతృత్వంలో ముదిగుంట గ్రామస్తులు జల సంరక్షణను ఒక ఉద్యమంలా చేపట్టారు. గ్రామంలో మొత్తం 400 ఇళ్లు ఉండగా, ఇప్పటికే 380 ఇళ్లలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవడం విశేషం. మిగిలిన ఇళ్లలో కూడా వీటిని ఏర్పాటు చేసేలా గ్రామ పంచాయతీ పర్యవేక్షిస్తోంది. పెరిగిన భూగర్భ జలాలు గ్రామంలో కేవలం నివాస ప్రాంతాల్లోనే కాకుండా, సమీపంలోని అటవీ ప్రాంతాల్లో కూడా 10 నీటి కుంటలను (చెరువులను) నిర్మించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఈ కుంటల్లోకి మళ్లించడం ద్వారా గ్రామ పరిసరాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ మాటల్లో.. ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ.. మా గ్రామంలో 1500 జనాభా ఉంది. నీటి ఎద్దడి రాకూడదనే సంకల్పంతో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతను నిర్మించాం. ప్రధాని మోదీ గారు మా గ్రామం గురించి ప్రస్తావించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది. ఇది గ్రామస్తులందరి సమిష్టి కృషి ఫలితం" అని తెలిపారు. ముదిగుంట గ్రామస్తుల ఈ చొరవ ఇతర గ్రామాలకు, ముఖ్యంగా నీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రాంతాలకు ఒక దిక్సూచిలా నిలుస్తోంది.



## ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

### 13వ పటాలం కమాండెంట్

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల టిజిఎస్‌పి 13వ పటాలం లో ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పటాలం కమాండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. దోభి, కుక్ పోస్టుల కొరకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి ఎలాంటి క్రిమినల్ కేసులలో ఉండకూడదని (సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ధ్రువపత్రం సమర్పించాలి), మంచిర్యాల జిల్లా, గుడిపేటకు చెందిన వారికి, పోలీస్‌గా మృతి చెందిన, పదవీ విరమణ పొందిన కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత, కులం, నివాసం ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, అనుభవ పత్రాలు సమర్పించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 6వ తేదీలోగా కార్యాలయానికి చేరుకునే విధంగా సమర్పించాలని తెలిపారు.

## అభ్యాసన సామర్థ్యాల పరీక్ష



**బెజ్జూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని ఎంపీపీ ఎస్ చిన్న సిద్దాపూర్ మరియు ఎంపీపీ ఎస్ కొత్తగూడా పాఠశాలలలో మూడవ తరగతి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకొనుటకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే సంస్థ ఆధ్వర్యంలో ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పరీక్షను సోమవారం నిర్వహించడం జరిగింది .ఎంపీపీ ఎస్ చిన్న సిద్దాపూర్ లో 8 మంది విద్యార్థులు ,అదేవిధంగా కొత్తగూడా లో ఏడుగురు విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఇందులో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగాప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని మండల విద్యాధికారిని జి. సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జి సునీత మరియు ఎస్. రవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కిరణ్ ఆర్.ఉదయ్ కిరణ్, మరియు మధుకర్ సిఆర్పి శ్రీనివాస్ మరియు శ్రీవాణి పాల్గొనడం జరిగింది.

# డ్రైవర్ల కంటి వెలుగు ప్రయాణాల్లో
# భద్రతకు పోలీసుల భరోసా







- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' ఉచిత కంటి వైద్య శిబిరం
- 330 మందికి కంటి పరీక్షలు..
- 50 మందికి ఉచితంగా అద్దాల పంపిణీ
- మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు ఎస్పీ తప్పని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరిక

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం సందర్భంగా ఈరోజు మధ్యానం బోథ్ మండల కేంద్రంలో పరిచయ గార్డెన్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ, కార్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ఆటోల లో ఇలాంటి అసంఘిక కార్యకలాపాలు చేయవద్దని, డ్రైవర్లకు ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్షలో బోథ్ చెందిన 330 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ నిష్ణాతుడైన కంటి వైద్యులు డాక్టర్ బి రామకృష్ణ ఎంఎస్ ఆప్తమాలజీ, వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద 50 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇచ్చారు. నలుగురికి శస్త్ర చికిత్సలు అవసరం ఉండగా వారిని ఆదిలాబాద్ పట్టణంలో ఉచితంగా వైద్య సేవలు అందించనునట్లు తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, గంజాయి మాదకద్ర వ్యాలు లాంటి వాటివి తరలకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్థానిక నాయకులు ఆడే గజేందర్, బోథ్ సీఐ డి గురుస్వామి, ఎస్ఐ లు వి పురుషోత్తం,జి సంజయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, ఆత్మ చైర్మన్ గొల్ల రాజు, స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికలు పూర్తి



**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి**

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం (జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వెనుక, బస్టాండ్ సమీపంలో) లో నిర్వహించగా, ఆన్ లైన్ లో ముందస్తుగా నమోదు చేసుకున్న అర్హులైన విద్యార్థులు పాల్గొన్నారని, ఎంపికలలో భాగంగా అభ్యర్థులకు శారీరక కొలతలు (ఎత్తు, బరువు), మోటార్ నైపుణ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 ఐ 10 మీటర్ల షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కిలో మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగుతో పాటు వైద్య పరీక్షలు (ఏజ్ వెరిఫికేషన్) నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.





# గ్రంథాలయాల అభివృద్ధికి సయప్టిగా కృషి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 2026-27 సంవత్సరానికి గాను పార్ట్ 1 కొరకు 1 కోటి 6 లక్షల 96 వేల 992 రూపాయల బడ్జెట్ అంచనా రూపొందించడం జరిగిందని, పార్ట్ 2 కొరకు 1 కోటి 66 లక్షల 13 వేల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలకు ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్ మ్యాచింగ్, నాన్ మ్యాచింగ్ పథకం నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలు సమకూర్చడం జరుగుతుందని, వేసవి అయినందున గ్రంథాలయాలలో ఎ.సి., కూలర్లు, వాటర్ మోటార్, గ్యాస్, సి సి కెమెరాలు ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ చర్యలు, గ్రామపంచాయతీలలో గ్రంథాలయ పన్ను చెల్లింపులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేక వసతుల కల్పన, కావలసిన పుస్తకాలు, కంప్యూటర్, హెడ్ ఫోన్లు, స్పీకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యత



- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రత్యేక చర్యలు
- గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి
- అనాథలు, డ్రాపౌట్ పిల్లలను గుర్తించి వసతి గృహాల్లో చేర్పించాలని ఆదేశం

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 6 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని, అనాథ పిల్లలను గుర్తించి వారిని తగిన వసతి గృహాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తించి వారికి తగిన పారితోషకం ఇప్పించాలని, 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పాఠశాలలలో చేర్పించాలని, ఇటుక బట్టీల దగ్గర ఉండే పిల్లలకు పని దగ్గర ప్రదేశాలలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనాథ పిల్లలు, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయా వసతి గృహాలలో చేర్పించాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కు అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అదనపు గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్, కేసీఆర్‌లకు
## వివాహ ఆహ్వాన పత్రిక

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తన చిన్న కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు అందజేశారు. చిన్నయ్య కుటుంబ స భ్యులతో కలి సి వారిని వేరువేరుగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. వివాహానికి తప్పకుండా హాజరై వధూవ రులను ఆశీర్వదించాలని చిన్నయ్య వారిని కోరారు.

## అనారోగ్యంతో యువతి మృతి

**కాగజ్‌నగర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ప్రాంతంలో సోలంకి పంచపుల (26) అనారోగ్యంతో మృతి చెందింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, సోమవారం ఉదయం ఇంటి వద్ద అపస్మారక స్థితిలో పడివుండగా కుటుంబ సభ్యులు గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. అనారోగ్య కారణాల వల్లే మరణం సంభవించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతిపై ఎలాంటి అనుమానం లేదని పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ల రెస్టు

**నెన్నెల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
నెన్నెల మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో పేకాట ఆడుతున్న ఆరుగురు యువకులను నెన్నెల పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 1210 నగదుతో పా టు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పో లీసులు తెలిపారు. పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## తానూర్ వారసంత వేలం

**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన వారసంత వేలం పాటలో ఎస్. నగేష్ రూ.3 లక్షల 2 వేలకు వేలం దక్కించుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుంచి వ్యాపారులు తరలివచ్చారు. నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ రూ. 10,000 డిపాజిట్ చెల్లించారు. నాగేష్‌తో పాటు ఇతర వ్యాపారులు కూడా తీవ్రంగా పోటీ పడ్డారు.



## యువకుడు ఆత్మహత్య

**కాగజ్‌నగర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సురేష్ (30) అనే ఆటో డ్రైవర్ ఆదివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పెళ్లి సంబంధాలు కుదరక పోవడంతో కొంతకాలంగా మానసికంగా బాధపడుతు న్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం తండ్రి నిద్రలేచి చూడగా సురేష్ మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి ఎటువంటి అనుమానం వ్యక్తం చేయలేదని తెలిపారు.

# అధునాతన పద్ధతిలో వ్యవసాయ సాగు

**డ్రోన్‌లతో నువ్వుల విత్తనాలు నాటే ప్రక్రియకు శ్రీకారం**
**అరగంటలోనే ఎకరం విత్తనాలు విత్తే ప్రక్రియ**
**ఆదిలాబాద్‌లో శాస్త్రవేత్తల ట్రయల్ రన్**

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రైతులు అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తూ వ్యవసాయ రంగంలో పంట సాగు చేస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన పద్ధతి సాగు విధానం కనిపిస్తోంది. రైతులు సాంకేతిక టెక్నాలజీని వాడుతూ... వీలైనంత వరకు వ్యవసాయ పెట్టుబడులను తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే క్రమంలో ఆదిలాబాద్ జిల్లాలో రైతులు డ్రోన్ లను వినియోగిస్తూ.. విత్తనాలు నాటే ప్రక్రియ కు శ్రీకారం చుట్టారు. శాస్త్రవేత్తలు క్షేత్ర పరిశీలన చేస్తూ వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు విత్తే ప్రక్రియ కోసం వినూత్నంగా ఆలో చించారు. పంట పొలాల్లో విత్తనాలు నాటడానికి కూలీల ఖర్చు, సమయం ఆదా చేసేందు కు అధునాతన సాంకేతికతను అందింపుచ్చుకుంటున్నారు. సాగులో డ్రోన్ పరికరాలను ఉపయోగిస్తున్నారు. కాగా జిల్లాలో మొట్టమొదటి సారిగా విత్తనాలను నాటేందుకు ఈ డ్రోన్ ను వినియోగించారు.



తాంసి మండలం పొన్నారి గ్రామానికి చెందిన రైతు లక్ష్మణ్ పంట చేనులో ప్రయోగాత్మకంగా నువ్వుల విత్తనాలను ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్‌తో నాటించారు. దీంతో రైతులకు మేలు జరగనుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**దేశంలోనే తొలిసారిగా ఇలా...**
దేశంలోనే తొలిసారిగా డ్రోన్ తో నువ్వుల విత్తనాల ప్రక్రియ ప్రారంభించారు. ఇందు కోసం డ్రోన్ కు కొన్ని మార్పులు కూడా చేశారు. వరుసకు వరుసకు మధ్య 30 సెం.మీ లు మొక్కకు మొక్కకు మధ్య 8 నుండి 10 సెం. మీలు దూరం వచ్చేలా డ్రోన్ కు మార్పులు చేసి దాని ద్వారా విత్తనాలు వేశారు. సాధారణంగా రైతులు ఒక ఎకరం వ్యవసాయ భూమిలో విత్తనాలు విత్తాలంటే కనీసం ఒక్కరోజైన పడుతుందని, కానీ ఇలా డ్రోన్ తో విత్తనాలను విత్తుకుంటే కేవలం అరగంటలో పూర్తయిపోతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాగా డ్రోన్‌తో విత్తనాలను వేయడం దేశంలోనే ప్రథమమని ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. మునిగెల రఘువీర్ పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విత్తనాలను వేయడం కోసం డ్రోన్లను కనుక వినియోగిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, కూలీల కొరత అధిగమించవచ్చని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నువ్వుల విత్త నాలు డ్రోన్‌తో వేసే ప్రక్రియ ట్రయల్ ర న్ చేశాం. ఈ ప్రక్రియతో రైతులకు మేలు జరగనుంది. సంప్రదాయ పద్దతులతో పోలిస్తే ఇలా డ్రోన్ వినియోగంతో సాగు పనుల్లో సమయం, ఖర్చు తగ్గుతుంది. వ్యక్తిగతంగా కొనుగోలు చేసే శక్తి లేని రైతులకు ఇలాంటి ఆధునిక వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం రాయితీపై అందజే యాలని కోరారు.

# బాటిలింగ్ డిపోను పునరుద్ధరించాలి



**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఎక్స్ రోడ్ వద్ద ఉమ్మడి ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ బాటిలింగ్ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం ఉట్నూర్ క్రాస్ రోడ్ వద్ద పోరాట సమితి నాయకులతో కలిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ చౌహాన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో కాసేపు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా భారత్ చౌహాన్ మాట్లాడుతూ...ఉట్నూరులోని బాటిలింగ్ కేంద్రంలో అగ్ని ప్రమాదం జరగడంతో జిల్లా కేంద్రానికి తరలించాలన్నారు. వెంటనే అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న భవనం కు మరమ్మతులు చేయించి, పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రారంభించక పోతే లంబాడహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలింధర్ చవాన్, రాథోడ్ ధర్మానాయక్, రాథోడ్ ప్రేమ్ కుమార్, జాదవ్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# ఏజెన్సీ రక్షణకు రిలే నిరాహార దీక్షలు

**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఏజెన్సీ రక్షణకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 20 తేది వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టనునట్లు ఆదివాసి సంఘాల నేతలు వెల్లడించారు. ఆదివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివాసి సంఘాలు, గోండ్వాన పంచాయితీ రాయి సెంటర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 20న అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 20 తేది వరకు ఏజెన్సీ రక్షణ కోసం రిలే నిరాహార దీక్షలు చేయాలనీ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో తీర్మానించారు. అమరవీరుల ఆశయ సాధన కమిటీ కమిటీని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ చైర్మన్ గా మేస్రం నాగ్ నాథ్ గౌరవ అధ్యక్షులుగా తొడసం నాగరావ్, ప్రధాన కార్యదర్శిగా కనక తుల్సిరాం, ఉపాధ్యక్షులు సోయం రాందాస్, జైరామ్ కార్య దర్శిగా గేడం భారత్, తొడసం హన్మంతు, సంయుక్త కార్యదర్శిగా కనక



హనుమంతరావు, సలహాదారులుగా తొడసం అమృత్ రావు, మెస్రం వెంకట్రావు, మెస్రం దుర్గు, కొట్నాక్ దేవ్ సావ్, పేందర్ దాదిరావ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గణేష్, బాపూరావ్, జిల్లా సార్మేడి తొడసం అమృత్ రావ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెందుర్ దాదా రావ్, సార్మేడిలు వెంకట్ రావ్, మెస్రం దుర్గు, కొట్నాక్ దేవ్ సావ్, గొండ్వాన వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు ఆడ హన్మంత్ రావ్, తుడుం దెబ్బ ఇంద్రవెల్లి అధ్యక్షులు పుర్క చిత్రు, ఖమ్ము, జుగ్నక్ భరత్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

**లింగాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఆత్రం సుగుణ గుంనూర్–బి ఆలయ సందర్శన, ప్రజల సమస్యలపై చర్చ కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం గుంనూర్–బి, అల్లిగూడ సమీప బుగ్గ గంగా ఆలయాన్ని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ సందర్శించి పూజలు చేశారు. అనంతరం గుంనూర్–బి గ్రామంలో ప్రజల సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ఆలయ అభివృద్ధి అంశాలపై చర్చిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామీణాభివృద్ధి జరుగుతోందని, గుంనూర్‌బి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్ట ణంలోని స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద సోమ వారం పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ ఆలయ పరిసరాలను సందర్శించి పనులను దగ్గ రుండి పర్యవేక్షించారు. ఆలయ ఆవరణలో పేరుకు పోయిన చెత్తచెదారాన్ని తొలగించారు. ఆలయ సమీ పంలో లీకేజీ అవుతున్న పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేశా రు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ హను మాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల యానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల గకుండా మున్సిపాలిటీ తరపున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.



# దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఆయా శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు నుంచి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పై వచ్చే దరఖాస్తులను క్షత్రే స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని చెప్పారు. పత్రికలలో వచ్చే ప్రతికూల వార్ల పై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అర్జీలను స్వీకరించారు. తిర్యాణి మండలం ఎదులపాడ్ గ్రామ సర్పంచ్ పార్వతి తమ గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న అరటిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని దరఖాస్తు చేసుకోకున్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్ ఆర్ఎస్ఆర్ కాలనీకి చెందిన మోతిరాం తనకు వస్తన్న పెన్షన్‌ను జన్కాపూర్‌కు బదిలీ చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. తిర్యాణి మండలం మొర్రిగూడ గ్రామానికి చెందిన హనుమంతరావు తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని, కాగజ్‌నగర్ పట్టణం విజయబస్తీకి చెందిన మహ్మద్ ఖాజా తనకు వస్తున్న పెన్షన్ నిలిచిపోయిందని, పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకు



న్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన మాన్విత తన తండ్రి ఉద్యోగం చేస్తూ మరణించినందున తనకు కారణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. కౌటాల మండలం బోదంపల్లికి చెందిన సంస్కృతి తాను కాన్పూర్ ఐఐటీలో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నందున లాప్‌టాప్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం తక్కళ్లపల్లికి చెందిన బుజంగ్‌రావు తనకు జారీ చేసిన భూమి పట్టా బుక్‌లో ఎకరం భూమి తక్కువగా నమోదైందని, సవరించాలని దరఖాస్తు చేసుకున్నాడు.



### మధ్యాహ్న భోజన కార్మికుల
## సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరితకు మెమోరాండం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ వేతనాలు, మెస్ బిల్లులు, కోడి గుడ్ల సరఫరా వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంట కార్మికులకు రూ.10 వేల వేతనం ఇస్తామన్న హామీని అమలు చేయాలని, కోడి గుడ్లు మరియు నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులు చెల్లించి, లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుజ్జమ్మ, విజయ, ఆశక్క, అరుణ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన విద్యార్థులకు
## దీక్షిత ఫెర్టిలైజర్ చేయూత

**బెజ్జూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వివరాలు విద్యార్థినిలకు దీక్షిత ఫెర్టిలైజర్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు సామాగ్రిని అందించినట్లు ప్రధానోపాధ్యాయులు మారుబాయి, వార్డెన్ శ్రీనివాస్ తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న క్రీడాకారులకు సామాగ్రితో పాటు దుస్తులను అందించినట్లు దీక్షిత ఫర్టిలైజర్ ప్రొప్రేటర్ కవ్వాల సాయి తెలిపారు. విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించేందుకు వ్యాపారి టీ షర్ట్ లను అందించినట్లు తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసం స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. దీక్షిత ఫెర్టిలైజర్ వ్యాపారి కవ్వాల సాయిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లిలో విద్యుత్ కార్మికుల ధర్నా

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ ఆర్టిసన్, అనామ్యాన్డ్, పీస్ రేటెడ్ కార్మికుల సమస్యల సాధనకోసం రాష్టంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్, ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి (ఐటీవిఎఎల్ఐసి) ఇచ్చిన పిలుపు మేరకు బెల్లంపల్లి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట విద్యుత్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ బెల్లంపల్లి డివిజన్ నాయకులు దేవేందర్, నవీన్, సుభాకర్,సింగారావు ఆనంద్ మాట్లాడారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టీసన్ లకు, అన్మాన్, పీస్ రేటెడ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్‌అమలు చేయాలనిన్నారు. పీస్ రేటెడ్ కార్మికులకు,



ఆర్టిసన్లకు ఏపీఎస్ ఈ బీసర్వీస్ రూల్స్ మలు చేసి అంటే, ప్రస్తుతం ఉన్న వోఅండ్ఎం సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీజీ ఎన్పీడీసీఎల్, టీజీ ఎస్పీడీసీఎల్‌లలో ఆన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిసన్ లు గా విలీనం చేయాలని కోరారు. ఏప్రిల్ ఏడో తేదీలో పరిష్కరించకుంటే 8వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగ విద్యుత్ ఉద్యోగుల సమ్మె చేపడుతున్నట్లు హెచ్చరించారు. ధర్నాలో ఆర్టీసన్ సంఘం నాయకులు ఎం శంకర్,జీ శ్రీనివాస్, జీ శ్రీను, ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభం



**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండలం రాజంపేట గ్రామపంచాయతీలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద మంజూరైన నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ బుర్రా పోచయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించగా వాటి మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.20 లక్షలుగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డు సభ్యులు గులాం జావీద్, బొట్టుపల్లి లావణ్య ప్రశాంత్, జాబరీ కిషోర్, కొమరం వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేరుగు శ్రీనివాస్

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఎన్నికల అధికారులుగా గోలి శ్రీనివాస్, సౌమ్య వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సీనియర్ న్యాయ వాది మేరుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సబ్బని సాయికుమార్ లు ఎన్నికయ్యారు. మొత్తం 58 ఓటర్లు ఉండగా 56 మంది న్యాయ వాదులు ఓటింగ్లో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులు మేరుగు శ్రీనివాస్, చేను రవికుమార్ లు పోటీ చేశారు. మేరుగు శ్రీనివాస్ కు 36 ఓట్లు రాగా రవికుమార్ కు 10 ఓట్లు వచ్చాయి. 26 ఓట్ల మెజార్టీతో శ్రీనివాస్ అధ్యక్షునిగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి పదవికి సునీల్, సబ్బని సాయికుమార్‌లు పోటీ చేశారు. సునీల్‌కు 24 ఓట్లు, సాయికుమార్ కు 31ఓట్లు వచ్చాయి. ఏడు ఓట్ల మెజార్టీతో సాయికుమార్ ప్రధాన కార్యదర్శిగా గెలిచారు. బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్లుగా సుధాకర్, దేవరాజు, జుబేర్ ఎన్నికైనట్లు తెలిపారు.

# పట్టణంలో అక్రమ నిర్మాణాలు ఆపాలి



**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎల్లెపల్లి శివారు కొందరు అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, వెంటనే ఆపాలని మాజీ కౌన్సిలర్ నల్లూరి పోశెట్టి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే రాధారుని ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 465లో అనుమతి లేకుండా అక్రమ కట్టడాలను చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు స్పందించి కట్టడాలను ఆపాలని భూమి పై సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జెసికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గుండి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ జబరి రవీందర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సహకారంతో చేపడుతున్న ఈ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డు పనులు చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు ప్రవీణ్, రాజు, మోహన్, తిరుపతి, భారతి, సునీత, గ్రామస్తులు గణపతి, గణేష్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల బకాయిలు
## వెంటనే చెల్లించాలి
### ఎస్టీయుటిఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూమన్న

**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ పేద విద్యార్థులకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు భూములయ్య యాదవ్ అన్నారు. సోన్ మండలంలోని పాక్ పట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లూరి వెంకన్న పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనేకసార్లు తమ సమస్యలపై ముఖ్యమంత్రికి చెప్పిన అవి పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేయాలన్నారు. బిల్లుల చెల్లింపుకు సంబంధించి నెలకు 700 కోట్ల స్థానంలో 1500కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనికోరారు. బీహార్ తరహాలో టెట్ పరీక్ష కనీస అర్హత మార్కులను తగ్గించుటకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. విద్యా కమిషన్ సిఫార్సుల్లో కొన్ని లోపాలు ఉన్నాయన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మణ్, జిల్లా హెడ్ క్వార్టర్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్, సోన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్ కుమార్, ఎం.సి. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# చేతులు మారుతున్న నకిలీ కరెన్సీ



- లక్షెట్టిపేటలో వెలుగు చూసిన అక్రమ బాగోతం
- గతంలో మంచిర్యాలలో తయారీ కేంద్రం ఏర్పాటు
- తాజాగా లక్షెట్టిపేటలో పట్టుబడ్డ నగదు

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నకిలీ కరెన్సీ నోట్ల చలామణి యథేచ్ఛగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్రమ మా ర్గంలో జిల్లాకు చేరుతున్న నకిలీ కరెన్సీ ఇక్కడి కొందరు ఏజెంట్ల సహాయంతో స్థానికంగా చలామణి అవుతోం ది. ఈ విషయమై కూపీ లాగిన పోలీసులు పక్కా ప్ర ణాళికతో నకిలీనోట్ల చలామణి ముఠాను అరెస్ట్ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గతంలోనూ జిల్లాలో నకిలీ కరెన్సీ చలామణి సంఘటనలు చోటుకోగా, ఇటీవల మళ్లీ అక్రమ దందా ఊపందుకుంది. గతంలో జైపూర్ మండల కేంద్రంగా నకిలీ నోట్ల చలామణి సంఘటన చోటు కోగా నిందితులను పోలీసులు అ దుపులోకి తీసుకున్నారు. టర్కీ ప్రభుత్వం రద్దు చేసిన కరెన్సీ నోట్లు కోట్లాది రూపాయలను జిల్లాలో తారుమారు చేసేందుకు ముఠా సభ్యులు ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నకిలీ కరెన్సీ చలామణికి ప్ర యత్నించి పట్టుబడ్డ నిందితులు ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు కాగా వారి నుంచి కోట్ల విలువ గలక రెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ కరెన్సీ చలామణి చేయడం కోసం మధ్యవర్తి ద్వారా మండలంలోని ఇందారం గ్రామానికి వచ్చిన నిందితులు పాగాల పున్నంకు రూ. కోటి 13 లక్షల టర్కీ కరెన్సీ చూపించి రూ. 50 వేలతో బేరం కుదుర్చుకోగా, తీగలాగిన పోలీసులు నిందితుల వద్ద చలామణిలోలేని టర్కీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో తూర్పు గోదావరి జిల్లా రాయవరం గ్రామానికి చెందిన పడాల వెంకట రామక్రిష్ణ, ముమ్మిడివరం మండలం సొమ్మిదేవరపాలెంకు చెందిన గుత్తుల క్రిష్ణకళ్యాన్, కత్రేనికొండి గ్రామానికి చెందిన నల్ల మోహన్‌కుమార్ లతో పాటు హైదరాబాద్‌లోని మీర్‌పేట్ ఏరియాకు చెందిన శేక్ మనోరఫీ, కరీంనగర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన విసనగిరి చంద్రశేఖర్‌లు ఉన్నారు.

**మంచిర్యాలలో తయారీ కేంద్రం....**
జిల్లా కేంద్రంలోని సున్నంబట్టి వాడలో నకిలీ నోట్ల తయారీ కేంద్రంపై 2016లో పోలీసులు దాడులు చేసి నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, తదితర సామగ్రిని స్వాధీనం చేసు కోవడం కలకలం రేపింది. స్థానికంగా ఓ ఇల్లు కిరాయి కి తీసుకొన్న కొందరు వ్యక్తులు నకిలీ కరెన్సీ నోట్లను త యారు చేస్తుండగా పోలీసులు అరెస్టు చేయడంతో ముఠా గుట్టురట్టయింది. సీసీసీకి చెందిన బొమ్మెన రా జశేఖర్ అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి దొంగ నోట్లు తయారు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రాజశేఖర్‌తోపాటు అతని మిత్రులు బేరం చంద్రయ్య, ముంజం సతీష్, పూదరి శ్రావన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనలో పోలీసులు రూ. 50 విలువగలవి 100 నకిలీ నోట్లతో పాటు కంప్యూటర్, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మంచిర్యాల కేంద్రంగా దొంగనోట్ల చలామణికూడా జోరుగా సా గుతోంది. జిల్లాలోని బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాల, శ్రీరాంపూర్, చెన్నూర్, లక్షెట్టిపేట, దండేపల్లిలో కొందరు యథేచ్ఛగా నకిలీ నోట్లను మార్పిడి చేస్తున్నట్లు సమాచారం. మంచిర్యాలలో త యారైన నకిలీ నోట్లతోపాటు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుంచి నకిలీ నోట్లను తెచ్చి ఇక్కడ చలామణి చేస్తున్నట్లు తెలుస్తోంది.

**లక్షెట్టిపేట కేంద్రంగా...**
తాజాగా లక్షెట్టిపేట పట్టణ కేంద్రంగా దొంగనోట్లను చలామణి చేస్తున్న ముఠాను ఫిబ్రవరి 28న పోలీసులు పట్టుకోవడం జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో 12 మంది నిందితులతో పాటు రూ. 6 లక్షల విలువగల నకిలీ కరెన్సీ నోట్లు, మూడు కార్లు, 11 సెల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ కేంద్రంగా ముద్రించిన న కిలీ కరెన్సీని అక్కడి వ్యక్తులు పలువురు ఇక్కడి తమ ఏజెంట్ల ద్వారా చలామణికి యత్నించి, అనూహ్యంగా పోలీసులకు చిక్కారు. అలాగే లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాలలోనూ నకిలీ కరెన్సీ దందా గతంలో పలుమార్లు వెలుగులోకి వచ్చింది. స్థానికులు కొందరు ఇతర రాష్ట్రాలలోని ఏజెం ట్ల ద్వారా నకిలీ కరెన్సీ తెప్పించుకొని జిల్లాలో చలా మణి చేస్తుండగా, పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల బ్యాంకుల్లోనూ నకిలీ కరెన్సీ నోట్లు తరుచుగా రావడమే దీనికి నిదర్శనం. నకిలీనోట్లు వచ్చిన సందర్భాల్లో బ్యాంకు అధికారులు వాటిపై రెడ్ ఇంక్‌తో మార్క్ చేయడం ద్వారా తిరిగి చలామణిలో ఉండకుండా నిరోధించేవారు. పెద్ద మొత్తంలో నోట్లు వచ్చిన సందర్భంలో పోలీసులకు సమాచారం ఇస్తుండటంతో లోతుగా దృష్టిసా రించడం ద్వారా వాటి కారకులను అరెస్టు చేస్తున్నారు. ఓ వైపు పోలీసులు ఎప్పటికప్పుడు నకిలీ దందాను అ రికట్టేందుకు చర్యలు చేపడుతున్నప్పటికీ పోలీసుల క ళ్లుగప్పి అదును చూసి అక్రమ దందాను కొనసాగి స్తుండటం గమనార్హం. ఇదిలా ఉండగా నకిలీ కరెన్సీ చలామణి వల్ల ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్నటి మునిసిపల్ ఎన్నికల సం దర్భంగా పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ చలామణిలోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.



## ఇసుక పారదర్శకంగా
# సరఫరా చేయాలి

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మన ఇసుక వాహనం' వ్బుసైట్, మొబైల్ యాప్ ద్వారా వినియోగదారులకు పారదర్శకంగా ఇసుక సరఫరా చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఇసుక బుక్ చేసుకుని దళారుల జోక్యం లేకుండా నేరుగా పొందవచ్చన్నారు. ట్రాక్టర్‌కు 775 చెల్లించి ఆన్లైన్లో బుకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక అందజేస్తామని, అవసరమైన చోట రవాణా సౌకర్యం కూడా కల్పించాలని అధికారులకు సూచించారు. ఏప్రిల్ 1 నుంచి జిల్లాలో నూతన ఇసుక విధానం పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, టీజీఎండీసీ అధికారి వెంకటేశ్వర్లు, భూగర్భ గనుల శాఖ ఏ.డి. గంగాధర్, భూగర్భ జల శాఖ ఏ.డి. సుహాసిని తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు , ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో టాన్స్‌జెండర్ ర్ వ్యక్తుల ఆర్థిక పునరావాస పథకం కింద సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కలెక్టర్ హరిత లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా. అడేపు బాస్కర్, సెక్షన్ ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి పసునుంటి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో అధికారులు పాల్గొనాలి



### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 2వ తేదీన నిర్వహించే గ్రామసభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ కె హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. గ్రామసభలో వచ్చే వివిధ సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామ సభ నిర్వహించే ప్రదేశాల్లో అవసరమైన షామియానాలు, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

**రుణాలు సద్వినియోగం చేసుకోవాలి..**
ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధిని మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లకు ఈఆర్‌ఎస్ పథకం కింద మంజూరైన రుణాల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీడబ్ల్యూఓ భాస్కర్, సెక్షన్ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

**పారదర్శకంగా ఇసుక సరఫరా...**
ప్రభుత్వ వెబ్‌సైట్, మొబైల్ యాప్ మన ఇసుక వాహనం' ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హరిత అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, మండల అభివృద్ధి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, టీజీఎండీసీ అధికారి వెంకటేశ్వర్లు, భూగర్భ గనుల శాఖ ఏడీ గంగాధర్, భూగర్భ జలాల శాఖ ఏడీ సుహాసినితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వినియోగదారులకు నిర్దేశిత ధరతో పార్దర్శకంగా ఇసుక సరఫరా చేసేందుకు మన ఇసుక వాహనం యాప్ రూపొందిం చిందని చెప్పారు. వినియోగదారులు ఈ యాప్ ద్వారా ఇసుక బుక్ చేసుకుని దళారుల జోక్యం లేకుండా ఇసుక పొందవచ్చని తెలిపారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణులు ప్రతీ నెల పరీక్షలు చేయించుకోవాలి

**వాంకిడి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
గర్భిణులు ప్రతీ నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని రింగరీట్ గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సోమవారం డీఎంహెచ్‌వో సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఇద్దరు కార్మికులకు మలేరియా జ్వరం రావడంతో గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న 26 మందికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినయ్, హెచ్‌ఈవో రవిదాస్, సిబ్బంది అశోక్, నితీష్, ఏఎన్‌ఎం పుష్ప, ఆశా వర్కర్ కమల తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూరును పర్యాటక
# కేంద్రంగా అభివృద్ధి చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

**చెన్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
రానున్న గోదావరి పుష్క రాలను దృష్టిలో ఉంచుకుని పంచక్రోశ గోదావరి ఉత్తర వాహిని తీర ప్రాంతమైన చెన్నూరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం చెన్నూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి వివేక్‌వెంకటస్వామి ప్రత్యేక శ్రద్ధ చూపించి చెన్నూరు ప్రాంత ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచు కుని రూ. 500 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చే పట్టాలన్నారు. పుష్కరఘాట్‌లు, స్నాన ఘట్టాలను నిర్మించాలని కోరా రు. గోదావరి తీరంలో నిర్మించతలపెట్టిన వైకుంఠదామాన్ని ఆధునిక సౌకర్యాలతో త్వరగా పుష్కరాల లోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రసిద్ధిగాంచిన కోటిలింగాల క్షేత్రం నారాయణపూర్ సమీపం లో పుష్కరఘాట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉత్తర వాహిని ము గింపు ప్రాంతమైన పారుపెల్లి కాలభైరవ స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయాలని, శాశ్వత రోడ్డు సౌకర్యం కల్పించా లన్నారు. అలాగే ఇటీవల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు జరు గుతున్న ఇబ్బందులపై తగు చర్యలు తీసుకోవాలని, రెండు రోజుల క్రితం మృతిచెందిన గురు కుల విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీ నారాయణరెడ్డి, కౌన్సిలర్లు శివకృష్ణ, శాంతవెంకటనర్సయ్య, నాయకులు జాడి తిరుపతి, రాజశేఖర్‌గౌడ్, వెంకటేష్, శంకర్, షఫీవుద్దీన్, మల్లయ్య, శ్రావణి, రాజన్న, ప్రసాద్, గణేష్‌సింగ్, వెంకట్ పాల్గొన్నారు.



## లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్

# మీట్‌లో ఆకట్టుకొన్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు నృత్యం





**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్-2026 కార్యక్రమం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్ర మాల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొని, అదిరిపోయే స్టెప్పులతో నృత్యం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. నిత్యం బిజీగా ఉండే నాయకుడిగా మాత్రమే కాకుం డా, కళల పట్ల తన ఆసక్తిని చాటుతూ సభికుల్లో కొత్త ఉత్సా హాన్ని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెమెంటోను అందుకొన్నారు.



## డిగ్రీ కళాశాలలో

# విత్తన బంతుల తయారీ

**కాగజ్‌నగర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగం, ఎకోక్లబ్ ఆధ్వ ర్యంలో సోమవారం విద్యార్థుల చేత విత్తనపు బంతులు(సీడ్‌బాల్స్) తయారి కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ.. వివిధ రకాల విత్తనాలు సేకరించి విద్యార్థుల చేత విత్తన బంతులు( సీడ్ బాల్స్)తయారు చేయించి వాటిని పలు చోట్ల వెదజల్లి వివిధ రకాల మొక్కలను మొలకెత్తించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎర్ర మట్టి, కంపోస్ట్ స్థానిక మొక్కల జాతులైన చింత, కానుగ, వేప, కుంకుడు, గుల్మొహర్ విత్తనాలను ఉపయోగించి విత్తన బంతులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వృక్ష శాస్త్ర విభాగం అధిపతి డా.దేవెందర్ వీరమల్ల, వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మినరసింహం, అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించకుంటే సమ్మె

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కె. హరితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు చిరంజీవి, మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాలేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంషద్, ప్రధాన కార్యదర్శి షకీర్ పాల్గొన్నారు.




## పాత ఇంటి కర్రలకు ఇందిరమ్మ

# ఇంటి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు




**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయి. పాత గుడిసెలను తొలగించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు తమ పాత ఇంటి కర్రలను (టేకు సామాగ్రి)ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కొంతమంది వాడుతున్నారు. ఐతే పాత టేకు కర్రలకు అటవీ శాఖ అధికారులు నిర్ణయించిన జరిమానాలు చెల్లిస్తు అనుమతి పత్రాన్ని పొందుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు వాడే టేకు కర్రను ముందస్తుగా అటవీ శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకుంటే జరిమానాలు విధించే అవసరం ఉండదని అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుండి పూరి గుడిసెల్లో ఉంటున్న ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అటవీ శాఖ అధికారులు నుండి ఎలాం టి అనుమతులు లేకుండా పాత కర్రలు ఉపయోగించడంతో జరిమాన చెల్లించవలసి వస్తుందని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయమై ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఆ శాఖ అధికారులు కల్పిస్తున్న అవగాహన తో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు ముందస్తు అనుమతి తీసుకుంటున్నారని అధికారులు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటి పన్ను చెల్లించిన రసీదు తో పాటు పాత ఇంటిలో ఉన్న టేకు కర్రలను లెక్కించి గ్రామ పంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రంతో పాటు వారి రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు పాత ఇంటి కర్రల ఫోటోలు జత చేసి అడవి శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలి. లబ్ధిదారులు చేసిన దరఖాస్తులను అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, జిల్లా అటవీ శాఖ అధికారికి అనుమతి కోసం పంపిస్తారు. లబ్ధిదారులు సమర్పించిన పత్రము ను పరిశీలించి, ఇందిరమ్మ ఇండ్లకు పాత కర్రను ఉపయోగించుటకు ఉత్తర్వులు జారీ చేస్తారు. డీఎఫ్ఓ జారీ చేసిన ఉత్తర్వులు మేరకు పాత టేకు కర్రను ఇందిరమ్మ ఇండ్లకు వినియోగించుకోవచ్చు. ఇంద్రవెల్లి రేంజ్ పరిధిలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పాత కర్ర ఉన్నట్లు ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకుంటే క్షేత్రస్థాయి పరిశీలించి, ఇందిరమ్మ ఇండ్లకు పాత కొర్రలు వినియోగించుటకు ఉన్నతాధికారుల అనుమతితో అనుమతి ఇస్తాం. అడవి శాఖ అనుమతి లేకుండా పాత కర్రను వినియోగించిన వారికి జరిమానులు విధించడం జరుగుతుంది. పాత కర్రలకు అనుమతి తీసుకుని ఉపయోగించుకుంటే లబ్ధిదా రులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

# అదిలాబాద్‌లో ఆహార ఉత్సవం





**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్, ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ఆహార ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.అతిక్ బేగంతో కలిసి ఆహార ఉత్సవంలో పాల్గొని విద్యార్థులు రాగి జావా పండ్లను వివిధ ఆకారాలలో చేపట్టిన ప్రదర్శనను తిలకించారు. అనంతరం చైర్పర్సన్ ను కళాశాల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అధ్యాపకులు సత్కరించిన అనంతరం విద్యార్థులు వివిధ రకాల మిల్లెట్స్ అండ్ సాలిడ్స్ వంటకాల రుచులను చూశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ డిగ్రీ చదివే విద్యార్థినిలు తమ ఆరోగ్య పరిరక్షణకు నిత్యం పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. చదువుల్లో రాణిస్తూ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, కోటయ్య, స్వప్న, నరేష్, కునాల్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ నియోజ వర్గంలోని కోటపల్లి మండలంలో జనగామ గ్రామ పంచాయితీలో సోమవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మారిశెట్టి పద్మ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామన్నారు. రూ. 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపక సర్పంచ్ కశెట్టి సతీష్, వెంచపల్లి సర్పంచ్ పడల రవళి సతీష్, ఉప సర్పంచ్ తలండి ముత్తయ్య, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ మరిశెట్టి తిరుపతి, మాజీ సర్పంచ్ భూతం కిష్టయ్య, సీనియర్ నాయకులు గట్టు భీమా గౌడ్, గట్టు తిరుపతి గౌడ్, కొడిశెట్టి చెంద్రయ్య, కొడిశెట్టి వెంకన్న, వార్డు సభ్యులు రాజన్న, మహేష్, మధునయ్య, లక్ష్మీ నాయకులు పాల్గొన్నారు.



# 'సితార'తో నితిన్ 43వ సినిమా



చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి నితిన్‌కు ఈ సినిమానైనా కలిసొస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.

# రామ్ చరణ్ 'పెద్ది' వాయిదా?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమా విడుదల మరోసారి వాయిదా పడబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు హల్ చల్ చేస్తున్నాయి. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, ముందుగా అనుకున్న ఏప్రిల్ 30వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడం కష్టమేనని సమాచారం. వాయిదా పడుతూ వస్తున్న ఈ చిత్రం, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వాయిదా పడటం తమిళ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న 'కర' చిత్రానికి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఏప్రిల్ 30న విడుదల కానున్న 'కర' మూవీకి ఇప్పుడు తెలుగు, తమిళ మార్కెట్లలో సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసే అవకాశం దక్కింది. వాస్తవానికి 'పెద్ది' చిత్రాన్ని మార్చి 2026లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. కానీ, షూటింగ్ సమయంలో రామ్ చరణ్‌కు చిన్న గాయం కావడం వల్ల చిత్రీకరణకు కాస్త విరామం ఇవ్వాల్సి వచ్చిందట. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను మే చివరలో లేదా జూన్ 2026లో విడుదల చేసేందుకు నిర్మాతలు కసరత్తు చేస్తున్నారట. బుచ్చిబాబు సనా, ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు వంటి స్టార్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా అవుట్‌పుట్ విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే చిత్ర యూనిట్ నిదానంగా పనులు పూర్తి చేస్తోందని టాక్. అధికారిక ప్రకటన ఇంకా రానప్పటికీ, ఇతర సినిమాల నిర్మాతలు, పంపిణీదారులు 'పెద్ది' కొత్త రిలీజ్ డేట్‌ను బట్టి తమ సినిమాల షెడ్యూల్స్‌ను అడ్జస్ట్ చేసుకుంటున్నారని తెలుస్తోంది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కాబట్టి సరైన టైమ్ చూసి మే లేదా జూన్‌లో విడుదల చేయడమే ఉత్తమమని మేకర్స్ భావిస్తున్నారు. ఇక ఈ విషయం తెలుసుకున్న మెగా అభిమానులు షాక్ అవుతున్నారు.



# పెళ్లయ్యాక కూడా తగ్గని కియారా క్రేజ్..

కియారా అద్వానీ ప్రస్తుతం మదర్ హుడ్‌ను ఆస్వాదిస్తూ జీవితంలో కొత్త దశను ఎంజాయ్ చేస్తున్నారు. సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న ఆమె ఇటీవలే ఓ బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తల్లి అయిన తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా మాట్లాడుతూ... తల్లి అయిన తర్వాత తాను మునుపటి కంటే మరింత బలంగా మారానని తెలిపారు. ఇప్పుడు నేను నన్ను 'టైగ్రెస్'లా భావిస్తున్నాను. జీవితాన్ని చూసే విధానం పూర్తిగా మారిపోయింది. కొన్ని విషయాలు పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదనిపిస్తే... మరికొన్ని చిన్న విషయాలు కూడా చాలా ముఖ్యంగా అనిపిస్తున్నాయి" అని పేర్కొన్నారు.అయితే పెళ్లికి ముందు ఉన్న తన వ్యక్తిగత జీవితం, సంబంధాల్లో పెద్దగా మార్పులేదని చెప్పారు. ముఖ్యంగా భర్త సిద్ధార్థ్ మల్హోత్రాతో ఉన్న బంధం ఇప్పటికీ అలాగే కొనసాగుతోందని తెలిపారు. మేము కలిసి బయటికి వెళ్లడం, సినిమాలు చూడడం, మాట్లాడుకోవడం వంటి విషయాల్లో ఎలాంటి మార్పు లేదు అని వెల్లడించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, కియారా త్వరలోనే టాక్సిక్ సినిమాతో వెండితెరపై రీ-ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో 'నాడియా' పాత్రలో కనిపించనున్న ఆమెతో పాటు నయనతార, హుమా ఖురేషి, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మొదట మార్చిలో విడుదల కావాల్సిన ఈ చిత్రం, ప్రస్తుతం జూన్ 4న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మదర్ హుడ్ తర్వాత కియారా అద్వానీ తిరిగి తెరపై ఎలా మెప్పిస్తారో అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. కాగా, మహేష్ బాబు 'భరత్ అనే నేను', రామ్ చరణ్ 'వినయ విధేయ రామ' & 'గేమ్ ఛేంజర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులని కూడా పలకరించింది బాలీవుడ్ హీరోయిన్ కియారా అద్వానీ. ఈ అమ్మడు పెళ్లైన తర్వాత కూడా సోషల్ మీడియాలో తన అందచందాలతో అదరగొడుతుంది.



## కలియుగ కల్పవృక్షం..

# వేపచెట్టు



మనిషి జీవితానికి.. వేప వృక్షానికి అవినాభావ సంబంధం ముడిపడి ఉంది. ప్రకృతి రిత్యా లభించే వేప చెట్టుతో ప్రకృతికి మానవాళికి కలిగే మేలు అంత ఇంత కాదు.. వివిధ ప్రాంతాల్లో, వివిధ దేశాలలో వేప చెట్టును అనేక రకాల పేర్లతో పిలుస్తారు. సతత హరిత వృక్షంగా పేరిగే ఈ వృక్షం ఆకురాలే కాలంలో ఆకులు రాలి వర్షభావ పరిస్థితులను తట్టుకొని పెరుగుతు మానవాళికి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. భారతదేశంలో 5 వేల సంవత్సరాలకు పూర్వం నుండే వేపను గుర్తించి దాని ఫలితాలను పొందుతున్నట్లు తెలుస్తుంది.

## ఆహారంగా..

తమిళనాడులో వేప లేత చిగుళ్ళు, పుష్పాలను ఉడికించి రసంగా తక్కువ పరిమాణంలో తీసుకొనుట వల్ల్ జీర్ణనాళానికి సంబంధించిన రుగ్మతలను నియంత్రించవచ్చునని నమ్ముతారు. పశ్చిమ బెంగాల్‌లో వేప లేత పత్రాలను వంకాయతో కలిపి బేగన్ అనే వంటకాన్ని అన్నంతో కలిపి తినటం వల్ల అది ఆకలిని ప్రేరేపిస్తుందని భావిస్తారు. ఇతర ఆగ్నేయాసియా దేశాలలోనూ, బర్మా, వియత్నాం, కంబోడియా మొదలైన దేశాలలో చింతపండుతో కలిపి వేప చిగుర్లు, పుష్పాలను మరిగించి తయారు చేసిన పులుసు చేదు లక్షణం తక్కువగా ఉండుట వల్ల ఆహారంగా ఉపయోగిస్తుంటారు.

## సాంప్రదాయ వైద్యంలో..

వేప ఆకులను వేడి నీటిలో కొది సేపు ఉంచిన తదుపరి ఆ నీటితో స్నానం చేయుట వల్ల చర్మ సంబంధ వ్యాధులను నయం చేయవచ్చును. మన దేశంలో, మన రాష్ట్రంలో అమ్మతల్లి (పోచమ్మ-చికెన్ ఫాక్స్) అయినప్పుడు కూడ వేప ఆకులు, ఔషదంగా ఉపయోగిస్తారు. మానవుడి రక్తంలోని చక్కెరను సమతా స్థితిలో ఏంచేందుకు వేప చెట్టు లేత చిగుర్లను లేదా వాటి రసాన్ని ఔషదంగా వాడుతారు. ఎండిపోయిన వేప ఆకులను పొడి చేసి బియ్యంలో కలిపి నిలువ చేసినపుడు, తెల్లపురుగు, లక్క పురుగు, ఆవాసం చేసే లక్షణాన్ని ఎక్కువ శాతం వరకు నియింత్రింవచ్చును.



## వైద్య రంగంలో..

మనదేశంలో వేపను ప్రకృతి ఔషద బండాగారం గా సర్వ రోగ నివారిణిగా, పిలుస్తారు. వేప ఉత్పాదాకాలను శిలీంధ్ర, బ్యాక్టీరియా, వైరస్ నాశనులుగా, మధుమేహాన్ని నియంత్రణలో ఉంచేటందుకు, క్యాన్సర్ నివారణకు కూడా తోడ్పతున్నట్లు అనేక పరిశోధనల వల్ల తెలుస్తుంది. అంతే కాకుండా ఆయుర్వేద, యునాని ఔషదాల తయారీలో కూడా వేప పత్రాలను, లేత బెరడును విరివిగా వాడుతారు. ఈ విధంగా వేప ఇన్ని ఔషద గుణాలు కలిగి ఉండడం వల్ల వేప పువ్వును ఆంధ్రప్రదేశ్, కర్ణాటకాలలో బెల్లం, చింత పులుసులో కలిపి ఉగాది పచ్చడిగా ఆ పర్వదినాన తాగుతారు. ఎండిపోయిన వేప పండ్ల ద్వారా తయారు చేసిన వేప పిండిని సాగు నేలలో కలిపినపుడు అది సహజ కీటక నాశినిగా, ఇతర చీడ పీడలకు సంబంధించిన గుడ్ల నుంచి వాటి డింభకాలు ఏర్పడకుండా నిరోదిస్తుంది. ఇన్ని విశిష్ట లక్షణాలు కలిగి ఉన్నది. వేపను ఒక పవిత్ర వృక్షంగా పూజిస్తారు. కృత్రిమ క్రిమి సంహార రసాయనాలను సమాంతరంగా వేప పిండిని కూడా సహాజ క్రిమి కీటక నివారణాలు ఉపయోగిస్తారు.

## ఇతర ఉపయోగాలు

వేప చెట్టు లేత పుల్లలను, పండ్లు శుభ్రము చేసుకొనుటకు ఉపయోగిస్తారు. వేప నూనెను చర్మ కేశ, దంతాల రక్షణకు భిన్నమైన రూపాలలో ఉపయోగిస్తారు. వేప నూనెలో ఉన్న ఔషద గుణాలు మానవుడిలో ఉన్న అతి పెద్ద గ్రంథి, జీర్ణక్రియలో ఉపయోగపడే కాలేయం విధులను ప్రేరేపించి రక్తాన్ని శుభ్రపర్చడానికి దోహదపడుతుంది. బాగా శుబ్రపరిచిన వేప నూనెను గోర్లకు వేసుకునే రంగులోను, స్త్రీలు ఉపయోగించే ఇతర సౌందర్య ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వేప గింజల నుండి తీసిన నూనెను సబ్బులలో, టూత్ పేస్టు లో ఉపయోగిస్తారు. వేప నుంచి తీసిన జిగురు కొన్ని ప్రత్యేకమైన లక్షణాలను కలిగి యుండటం వల్ల అతి తక్కువ బాఘుతలో ఉపయోగించి కొన్ని రకాల ఆహారంగా పదార్థాలను నిల్వ చేసినపుడు సంరక్షిణిగా పని చేస్తుంది. వేప నూనె నుంచి తీసిన నింబిన్,నింబియిన్,నింబిడిన్ అనే మూడు రకాల చేదు పదార్థాలు ఔషద గుణాలను, సహాజ చీడ పీడ నాశిని లక్షణాలను కలిగి ఉంటాయి. హోమియోపతిలో పలు రకాల రోగాలను నయం చేసే గుణం దీనికి ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా వేపచెట్టు వేరు, కొమ్మ, పూలు, కాయుల, పండ్లు గింజలు, బెరడు, బెరడు తీసిన మధ్య భాగం, పచ్చి ఆకులు, ఎండు ఆకులు, వేప చెట్టు క్రింది గాలి ఇలా ప్రతి భాగం మానవాళికి ఎంతో ఉపయోగపడుతుంది. ఈ వృక్షం ముఖ్యంగా వాతావరణంలో ఉన్న కార్బన్ డై ఆక్సైడ్‌ను ఎక్కువగా గ్రహిస్తుంది. ఫలితంగా ఇది కాలుష్య నివారిణిగా కూడా పనిచేస్తుంది. ఎండిన వేపను కలపగా కూడా ఉపయోగించు కోవచ్చును. ఇన్ని విధాలుగగా ఉపయోగపడే వృక్షంతో సమానమైన వృక్షం మరోటి లేదన్నది నిజం.



## సామాజిక బాధ్యత..

మన దేశంలో , రాష్ట్రంలో నీడ కొరకు వేప చెట్లను పాఠశాలలో, కళాశాలలో, కార్యాలయాలలో దేవాలయాల చుట్టు ఉన్న ఖాళీ ప్రదేశాలలో పెంచడం మనం బాధ్యతగా స్వీకరించాలి. సామాజిక అడవుల పెంపకంలో భాగంగా వేప మొక్కలను నీడ కొరకు విరివిగా రహదారుల వెంట కూడా పెంచవచ్చును. గత 3 దశాబ్దాల నుంచి అనేక రంగాలలో అభివృద్ధి పేరిట విస్తరించిన మానవ కార్యకలాపాల వల్ల సహజమైన ప్రకృతిని ధ్వంసం చేస్తు కృత్రిమమైన ప్రకృతిని నిర్మించే క్రమంలో ఎంతో వయస్సు కలిగిన వృక్ష సంపద నరికి వేతకు గురవుతోంది. ఉదాహరణకు రహదారుల వెడల్పు పేరిట నీడను ఇచ్చే 20 సంవత్సరాల పై బడిన వేప చెట్లు కూడా నరికి వేతకు గురవుతున్నాయి.




కాలుష్య నివారిణిగా పని చేసే ఈ వృక్షం లేక పోవడం వల్ల వాతావరణంలో సీఓ2 పరిమాణం పెరగటం వల్ల అసాధారణంగా ఉష్ణోగ్రతలు పెరిగేటందుకు అవకాశం ఉంటుంది. ఇన్ని విశిష్ట లక్షణాలు కలిగిన వేప ప్రాముఖ్యతను నవ తరానికి తెలియచేయవలసిన బాధ్యత మనందరిది. ఇప్పటకైన అనేక రకాలుగా అర్థికంగా ఉపయోగపడే మొక్కల గురించి పాఠ్యాంశాలలో పొందుపరిచారు. వాటి గురించి విశదంగా బోధించే బాధ్యత ప్రస్తుతం ఆపాధ్యాయునిది. అధ్యాపకునిది. ఇన్ని గొప్ప లక్షణాలను కలిగి ఉన్న వేప వృక్షంను మనందరం సామాజిక బాధ్యతగా గుర్తించి కాపాడుకోవాలి. రేపటి తరానికి దీని ప్రాముఖ్యతను తెలియచే యాలి. దీన్ని ప్రతి సంవత్సరం దనమహోత్సవం సందర్భంగాగ అన్ని కళాశాలల్లోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాఠశాలలోని విద్యార్థులు కూడా తప్పకుండా అ వేప మొక్కను నాటే ప్రయత్నం చేయాలి.

# గురుకుల విద్యార్థిని మృతిపై విచారణ

## ఇద్దరు ఉపాధ్యాయుల తొలగింపు

- విధుల్లో నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరించిన ఇద్దరిపై జోనల్ అధికారి వేటు..
- కలెక్టర్‌కు నివేదిక సమర్పణ
- గడ్డిమందు ఎలా వచ్చిందనే దానిపై వీడని మిస్టరీ
- గురుకుల పాఠశాలలో వరుస ఘటనలతో ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు





**చెన్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని శ్రీహిందూ మృతిపై కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి సీహెచ్ గిరిజ, మంచిర్యాల జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి రామ కళ్యాణి సంయుక్తంగా విచారణ జరిపారు. పాఠశాలలో జరిగిన ఘటనపై సి బ్బంది, బాలికలతో మాట్లాడామని, ఈ నివేదికను కలెక్టర్‌తో పాటు సొసైటీ ఉన్నతాధికారులకు సమర్పించినట్లు జోనల్ అధికారి గిరిజ వివరించారు. అజాగ్రత్తగా వ్యవహరించినందుకు ఇద్దరు ఉపాధ్యాయులను వెంటనే విధుల నుంచి తొలగించామని ఆమె పేర్కొన్నారు. శ్రీహిందూ చికిత్సపొందిన ప్రైవేట్ దవాఖానకు రూ.26 వేలను చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపాల్ చెల్లించారని తెలిపారు. గుర్తు తెలియని ద్రావణాన్ని తాగినట్లు విద్యార్థిని హౌస్ టీచర్‌కుగానీ, హెల్త్ సూపర్ వైజర్‌కుగానీ తెలిపితే సత్వరమే మెరుగైన చికిత్స అందించేవారమని పేర్కొన్నారు. ఏదేమైనప్పటికీ బాలిక మృతి చెందడం విషాదకరమైనదని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతున్నామన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు.

**గురుకులాలపై శీతకన్ను...**
గురుకుల పాఠశాలలో ఏం జరుగుతున్నదోనని, ఎప్పుడు ఎలాంటి వార్త వినవలసి వస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. చెన్నూర్‌లో తరచూ ఏదో ఒక హాస్టల్‌లో సంఘటనలు జరుగుతుండడం ఇందుకు కారణమవుతున్నది. ఇదే నెలలో మహాత్మా జ్యోతిబాపులే విద్యార్థి అదృశ్యమవడం, మళ్లీ ఆచూకీ లభించడం.. ఈ సంఘటన మరువకముందే గురుకులంలో ఓ విద్యార్థిని మృతి చెందడం ఆందోళన కలిగిస్తున్నది. వరుస ఘటనలతో గురుకులాల నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజల్లో సందేహాలు తలెత్తుతున్నాయి.

**గడ్డిమందు ఎలా వచ్చింది?**
స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థి మృతిపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. విద్యార్థిని ఆత్మహత్య పట్టణంలో కలకలం రేపగా, గడ్డిమందు పాఠశాలలోకి ఎలా వచ్చిందనేది ప్రశ్నార్థంగా మారింది. ప్రతి నెలా రెండు, నాలుగు ఆదివారాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లలను కలిసే అవకాశం ఉంటుంది. పాఠశాల ప్రధాన గేటు ఎదుటే క్షుణ్ణంగా పరిశీలిస్తారు. బయటి నుంచి తెచ్చిన పదార్థాలను అనుమతించకపోగా, పూర్తిగా పరిశీలించాకే సందర్శకులను విజిటర్స్ గదుల్లోకి అనుమతిస్తారు. కాగా, సక్రమంగా తనిఖీలు నిర్వహించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. గడ్డిమందు తాగిన విషయం పాఠశాల సిబ్బంది గుర్తించకపోవడం, వైద్య సిబ్బందికి ఫుడ్ పాయిజన్ అని చెప్పడం, పరిస్థితి విషమించేదాకా స్థానిక దవాఖానలో చికిత్స అందించడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. విద్యార్థుల ఆలనాపాలనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆత్మహత్య చేసుకోవాల్సినంత బలమైన కారణమేమిటని, గడ్డిమందు ఎక్కడి నుంచి వచ్చింది? ఇటీవల హాస్టల్ నుంచి ఔటింగ్‌కు వెళ్లినప్పుడు తెచ్చుకొని ఉంటుందా? అనే పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా, శ్రీహిందూ మృతి ఘటనలో జిల్లా జూనియర్ ప్రిన్సిపల్ జడ్జి నిరోషా రికార్డ్ చేసిన మరణవాంగ్మూలమే ఇప్పుడు కీలకంకానున్నది. ఏదైమైనా సంక్షేమ హాస్టళల్లో వరుస సంఘటనలు తలెత్తుతుండడంతో నిర్వాహకుల తీరుపై ఆందోళన కలుగుతున్నది. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరముంది.

---

### ఏప్రిల్ 5న అయోధ్య

# కాశీకి బస్సు సర్వీస్

**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఎప్రిల్ 5 న కాశీ, అయోధ్య కు ప్రత్యేక టిజి ఆర్టీసీ నిర్మల్ డిపో లగ్జరీ సర్వీస్ నడుపుతున్నట్లు డి. పండరి. తెలిపారు. ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్ నుండి ఎప్రిల్ 5వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. మధ్యప్రదేశ్ లోని మహైర్ శారదా దేవి శక్తి పీఠం, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం, శక్తి పీఠం, కాశీ, కాశీ లోని కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగం, కాశీలో విశాలాక్షి శక్తి పీఠం, అన్నపూర్ణ, కాలభైరవ, 84 ఘాట్లు, ధనవంతర బావి మెదలగునవి, అయోధ్య బాల రాముడు, సరయునది, శ్రీరామ్ పట్టాభిషేకం, తర్వాత లక్నో దగ్గర గల నైమి శరణ్య దేవతలు యజ్ఞం చేసిన స్థలం, శ్రీ విష్ణు దేవాలయం, గౌమతి నది, చక్రతీర్థమ్,ఉజ్జాయిని, జ్యోతిర్లింగం, ఉజ్జాయిని శక్తి పీఠం, ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం. మొత్తం 4 శక్తి పీఠాలు, 3 జ్యోతిర్లింగాలు దర్శించుకొనే భక్తులకు ఏర్పాటు చేయడం జరిగింది జరిగిందన్నారు. తిరిగి ఈ యాత్ర బస్సు నిర్మల్‌కు 11 వ తేదీ తిరిగి వస్తుందని తెలిపారు. 7 రోజులు యాత్ర ఉంటుందని ఒకరికి రూ.8000/- బస్ చార్జీ ఉంటుందన్నారు.

## అగ్నివీర్‌కు దరఖాస్తు చేసుకోండి

**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
భారత సైన్యంలో సేవ చేసినందుకు భారత రక్షణ శాఖ ఆధ్వర్యంలో అగ్ని వీర్ అగ్నిపత్ ఉద్యోగుల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖఅధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. భారత ప్రభుత్వం అగ్నిపథ్ పథకంలో భాగంగా భారత సైనిక విభాగంలో అగ్నివీర్‌లో చేరేందుకు 2027 సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

---

# ఏప్రిల్ 6న బాసరకు సీఎం రేవంత్ రెడ్డి

- రూ.300 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం!
- రూ.100 కోట్లతో జ్ఞాన సరస్వతీ క్షేత్ర పునర్నిర్మాణం
- మాస్టర్ ప్లాన్ అమలుకు శంకుస్థాపన
- ముధోల్‌లో రూ.200 కోట్లతో మోడల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్
- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**ముధోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం):**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చే నెల (ఏప్రిల్) 6వ తేదీన బాసర పుణ్యక్షేత్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి సుమారు రూ. 300 కోట్ల విలువైన పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**ఆలయ పునర్నిర్మాణానికి 'మాస్టర్ ప్లాన్'**
దక్షిణ భారత దేశంలోనే ఏకైక చదువుల తల్లి క్షేత్రమైన బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంకల్పించింది. రూ. 100 కోట్ల భారీ వ్యయంతో ఆలయ పునర్నిర్మాణ పనులకు, మాస్టర్ ప్లాన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఏప్రిల్ 6న ఉదయం 11 గంటలకు బాసరకు చేరుకోనున్న సీఎం ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు. అనంతరం అభివృద్ధి పనులను ఆవిష్కరిస్తారు.

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పు**
**రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్...**
ముధోల్ నియోజకవర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే లక్ష్యంతో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'ఇంటిగ్రేటెడ్ స్కూల్' (సమీకృత పాఠశాల) నిర్మాణానికి కూడా సీఎం బాసరలోనే భూమిపూజ చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని వసతులతో కూడిన ఈ పాఠశాల భవిష్యత్తులో నియోజకవర్గానికే తలమానికంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**గత పాలకుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఫైర్...**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైనప్పటికీ, అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు. బాసరను కేవలం పర్యాటక ప్రాంతంగానే చూశారు తప్ప, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయలేదని ఆయన ఆరోపించారు. తాను అసెంబ్లీలో పలుమార్లు బాసర సమస్యలపై గళమెత్తానని, స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి విన్నవించడంతో సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**నియోజకవర్గంలో పండుగ వాతావరణం...**
ముఖ్యమంత్రి రాకను శుభపరిణామంగా అభివర్ణించిన ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రజల తరపున రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బాసర క్షేత్రాన్ని యాదాద్రి తరహాలో ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దేందుకు ఈ పర్యటన నాంది పలుకుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

---



## పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**సారంగాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాన్ని సోమవారం నిర్మల్ పంచశీల్ టిటిసి కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిఓ అజీజ్ ఖాన్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిర్మూలన,తోపాటు చెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ చేయడంతో సంపద ఎలా సృష్టి ఛలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంతారావు,స్వచ్ భారత్ మిషన్ జిల్లా అధికారి మధుమిత,గ్రామ సర్పంచ్ కునేరు భూమన్న, ఉప సర్పంచ్ ఐర కృష్ణారెడ్డి క్లస్టర్ పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, గోపికృష్ణ, రజిత రాజమోహన్ వివిధ గ్రామాల సిబ్బంది పంచశీల్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇండ్ల గణన

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో చేపట్టనున్న జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ భారతి హోళికేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, చార్జ్ అధికారులు, టెక్నికల్ ఇన్చార్జ్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వర్ రావు పాల్గొన్నారు.

---

## బాసర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**ముధోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం):**
సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 6వ తేదీన బాసర పర్యటనకు రావడం ఖరారైందని మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి వెల్లడించారు. ఆదివారం రాత్రి ఆయన ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన కీలక వివరాలను పంచుకున్నారు. ఈ పర్యటన ద్వారా బాసర పుణ్యక్షేత్రం, ముధోల్ నియోజకవర్గ అభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బాసర క్షేత్ర అభివృద్ధి పనులకు ఈ పర్యటనలో మోక్షం కలగనుంది. మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు, రూ. 100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేస్తారని వేణుగోపాల్ చారి తెలిపారు. జ్ఞాన సరస్వతీ అమ్మవారి క్షేత్రాన్ని ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ముధోల్ ప్రాంత విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణానికి బాసర వేదికగానే శ్రీకారం చుట్టనున్నారు. రూ. 200 కోట్ల భారీ నిధులతో నిర్మించ తలపెట్టిన ఈ సమీకృత పాఠశాల భవన నిర్మాణానికి సీఎం భూమిపూజ చేస్తారని ఆయన వివరించారు. ఈ పాఠశాల వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. బాసర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేణుగోపాల్ చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల బాసర క్షేత్రం వెనుకబడిందని, ప్రస్తుత ప్రభుత్వం పక్కా ప్రణాళికతో నిధులు కేటాయించి అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన బాసర ప్రజలకు మరియు భక్తులకు ఒక శుభపరిణామమని ఆయన కొనియాడారు.




వివరాలు 2వ పేజీలో..

- పేదింటి ఆడపిల్లల ఆశలపై అధికారుల నిర్లక్ష్యపు నీళ్లు!
- లబ్ధిదారులకు చుక్కలు చూపించిన 'కళ్యాణలక్ష్మి' చెక్కులు!
- అందాల్సిన 'సాయం'.. మిగిల్చిన 'అన్యాయం'!
- ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇచ్చినప్పుడే కాలం చెల్లిన చెక్కులు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా కనికరించని వైనం.
- చెక్కు ఇవ్వగానే సరిపోదు...
- బ్యాంకులో చెల్లితేనే కదా కడుపు నిండేది!
- పంపిణీ చేసిన రెండు రోజులకే కాలం చెల్లిన చెక్కులు
- బ్యాంకుల్లో చెల్లవని తేల్చిచెప్పిన అధికారులు..
- 20 రోజులు గడిచినా పరిష్కారం చూపని వైనం..
- కాలం చెల్లిన చెక్కులను ఆర్డీఓ కార్యాలయానికి పంపాం..
- త్వరలోనే తేదీ మార్చి లబ్ధిదారులకు కొత్త చెక్కులు అందజేస్తామంటున్న రెవెన్యూ యంత్రాంగం..

# కళ్యాణలక్ష్మి.. కన్నీటి లక్ష్మి!

## అప్పుల బాధలో లబ్ధిదారులు

'కూతురి పెళ్లి కోసం చేసిన అప్పుల భారం ఒకవైపు.. ఆ భారాన్ని ప్రభుత్వం ఇచ్చే 'కళ్యాణలక్ష్మి' తీరుస్తుందన్న ఆశ మరోవైపు. ఆ ఆశలే పెట్టుకుని, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందిన చెక్కును కళ్లకద్దుకుని ఇంటికి తీసుకెళ్లారు ఆ పేద తల్లిదండ్రులు. ఆ ఒక్క కాగితం ముక్క తమ కష్టాలన్నింటినీ తీరుస్తుందని భావించారు. కానీ, తీరా బ్యాంకు మెట్లు ఎక్కాక తెలిసింది.. తాము ఆశగా పట్టుకున్న ఆ చెక్కుకు అసలు విలువ లేదని, అది కేవలం కాలం చెల్లిన కాగితం మాత్రమేనని! ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన ఆ కళ్లల్లో ఇప్పుడు ఆనందానికి బదులు కన్నీళ్లు మిగిలాయి. పేదింటి పెళ్లికి ఆసరాగా నిలవాల్సిన పథకం, అధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులకు శాపంగా మారింది. కళ్యాణలక్ష్మి అంటే కేవలం ఒక చెక్కు మాత్రమే కాదు.. అది ఒక పేద కుటుంబం పరువు, 20 రోజులుగా అధికారులు కాలయాపన చేయడం సమంజసం కాదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఆరు కుటుంబాలకు వెంటనే కొత్త చెక్కులు అందేలా చూడాలని 'ప్రభాత సమాచారం' కోరుతోంది.

**బజార్‌హత్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం):** పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థికంగా కొండంత అండగా నిలవాల్సిన 'కళ్యాణలక్ష్మి' పథకం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులకు శాపంగా మారింది. ప్రభుత్వం ఇచ్చే సాయంతో అప్పులు తీరుతాయని ఆశపడ్డ పేద కుటుంబాలకు, కాలం చెల్లిన చెక్కులు ఇచ్చి వారి ఆశలపై అధికారులు నీళ్లుచల్లారు. చేతికి అందిన కాగితం ముక్క బ్యాంకులో చెల్లదని తేలడంతో, ఆ పేద తల్లిదండ్రులు ఇప్పు డు దిక్కుతోచని స్థితిలో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..?**

ఈ నెల 7వ తేదీన బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా మొత్తం 70 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఎంతో సంబరంగా, ఆశగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వాటిని నగదుగా మార్చుకునేందుకు బ్యాంకులకు వెళ్లారు. అయితే, అక్కడ వారికి ఊహించని షాక్ తగిలింది. పంపిణీ చేసిన చెక్కులలో ఆరు చెక్కులు అప్పటికే కాలం చెల్లినవి కావడంతో బ్యాంకు అధికారులు వాటిని తిరస్కరించారు. చెక్కులపై మార్చి 5వ తేదీ గడువు ఉండగా, అధికారులు వాటిని మార్చి 7న పంపిణీ చేయడం గమనార్హం. అంటే, పంపిణీ చేసిన రోజే ఆ చెక్కులు చెల్లకుండా పోయాయి.

**బ్యాంకుల్లో అవమానం.. ఇంటి వద్ద అప్పుల బాధ!**

"బ్యాంకుకు వెళ్తే ఇది చెల్లని చెక్కు అని అందరి ముందు వెనక్కి పంపారు. చేతిలో చెక్కు ఉన్నా నగదు రాకపోవడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూతురి పెళ్లి కోసం చేసిన అప్పులు తీర్చడానికి ఈ సొమ్ము వస్తుందని ఆశపడ్డ వారిని అధికారుల నిర్లక్ష్యం నట్టేట ముంచింది. 20 రోజులు గడుస్తున్నా, తప్పును సరిదిద్ది కొత్త చెక్కులు ఇవ్వడంలో రెవెన్యూ యంత్రాంగం తీవ్ర జాప్యం చేస్తోంది. పొరపాటు జరిగినట్లు తెలిసినా, ఉన్నతాధికారుల నుంచి స్పందన లేకపోవడంపై లబ్ధిదారులు మండిపడుతున్నారు.

**త్వరలోనే కొత్త చెక్కులు ఇస్తాం: ఎంఆర్ఓ**

ఈ విషయమై 'ప్రభాత సమాచారం' బజార్‌హత్నూర్ ఎంఆర్ఓను వివరణ కోరగా.. సాంకేతిక కారణాల వల్ల కొన్ని చెక్కుల గడువు ముగిసిన మాట వాస్తవమేనని అంగీకరించారు. ఆ చెక్కులను ఇప్పటికే వెనక్కి తీసుకున్నామని, వాటిని తేదీ సరిచేయడం కోసం ఆర్డీఓ కార్యాలయానికి పంపించామని తెలిపారు. జిల్లా కార్యాలయం నుండి కొత్త చెక్కులు అందిన వెంటనే లబ్ధిదారులకు స్వయంగా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**లబ్ధిదారుల డిమాండ్..**

పేద కుటుంబాల ఆశలతో ఆడుకుంటున్న ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని వీడి, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బాధిత కుటుంబాలకు కొత్త చెక్కులు అందజేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలి



- అవినీతి, అక్రమాలపై సీబీఐ, సిట్‌తో విచారణ జరిపించాలి
- కార్మికులపై విజిలెన్స్ పేరుతో వేధింపులు మానుకోవాలి
- శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ ముందు టీబీజీకేఎస్ ధర్నా
- సమస్యల పరిష్కారం కోసం జీఎంకు వినతి

**శ్రీరాంపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని, కార్మికులపై విజిలెన్స్ పేరుతో వేధింపులు మాను కోవాలని, సింగరేణిలోని కుంభకోణాలు, అవినీతి అక్రమాలపై సీబీఐ, సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎ దుట టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు ధర్నా చేశారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు జీఎం ఆఫీస్‌కు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్ర ధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు సమస్యల పరిష్కారం కోసం జీఎం శ్రీనివాస్ కు వినితి పత్రం అందించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ పొందే సంస్థగానే చూస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది, భట్టి విక్రమార్కలు సంస్థను వారి జేబు సంస్థలాగా చూస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. వెంటనే మడికల్ బోర్డు ఏర్పాటు చే యాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 113 మెడికల్ బోర్డులు ఏర్పాటు చేసి, 1391 మం దికి కారుణ్య ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, టీబీజీకేఎస్‌కే దక్కుతుందన్నారు. కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, టీబీజీకేఎస్ కేంద్ర కార్యదర్శి పానగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యుడు వెంకటరమణారెడ్డి, బ్రాంచ్ కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, గొర్ల సంతోష్, బుస్స రమేశ్, గోవిందుల రమేశ్, లాలా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, పిట్ కార్యదర్శులు దుర్గం రవి, బానోత్ రాజునాయక్, గడ్డం మల్లయ్య, వికాస్, జైపాల్‌రెడ్డి, గోపాల్, వంగ తిరుపతి, రాజ్‌కుమార్, తిరుపతిరావు, వినయ్, బీఆర్ఎస్ నాయకులు ప్ర శాంత్, కాటం రాజు, దేవయ్య, బిరుదు శ్రీనివాస్, తిరుమల్‌రావు, జగదీశ్ తదితరులుఉ పాల్గొన్నారు.



# మా బతుకులు ఇంతేనా..!

**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

పీడిత ప్రజల కోసం పీపుల్స్ వార్ ఉద్యమంలో పాల్గొని లొంగిపోయిన వారికి పునర్వాసం హామీ ఇచ్చిన మా బతుకులు మారడం లేదని లొంగిపోయిన మావోయిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో వివిధ దళాలు పనిచేస్తూ 15 ఏళ్లుగా లొంగిపోయిన తమకు ఇప్పటివరకు పునరవాసం కల్పించలేదని కనీసం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదని ఇండ్ల స్థలాలు ఇచ్చిన పట్టాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విమానాలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో జెసిపి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్ మురళి, రాజన్న మల్లేష్ శ్రీనివాస్ రవీందర్ లలిత సరూప భీమన్న గోవిందు పాల్గొన్నారు.



## జనగణన-2027 హౌజ్ లిస్టింగ్

# బ్లాకుల గుర్తింపు పకడ్బందీగా జరగాలి

**పోర్టల్‌లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల వివరాల నమోదు తప్పనిసరి**

**ప్రతి బ్లాక్‌లో 700 నుండి 850 మంది జనాభా ఉండేలా విభజన : భారతి హోలికేరి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు సెన్సస్ డైరెక్టర్ ఆదేశం**



**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)** జనగణన-2027 నిర్వహణకు సంబంధించి గృహ సముదాయాల బ్లాక్‌లు (హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు)ను ఖచ్చితంగా గుర్తించి, వాటి వివరాలను సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో జనగణన--2027 విధి విధానాలపై ఆమె సమగ్రంగా చర్చించారు. మే 11 నుంచి ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి జిల్లాలో అవసరానికి 10 శాతం అధికంగా ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి నియమించాలని సూచించారు. నియమితులైన వారి పూర్తి వివరాలను సీఎంఎంఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎన్యుమేటర్ల నియామకంతో పాటు, ముందస్తుగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లను జనాభా ఆధారంగా, రెవెన్యూ గ్రామాలు, పంచాయతీలు, వార్డుల వారీగా హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లుగా విభజించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, ఇళ్లను ప్రత్యక్షంగా గుర్తిస్తూ బ్లాక్‌లను రూపొందించాల్సిందిగా సూచించారు. ఒక్కో హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లో సుమారు 700 నుంచి 850 మంది జనాభా ఉండేలా సమతుల్యంగా విభజన చేయాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో పరిశీలన లేకుండా బ్లాక్‌లను రూపొందిస్తే, కొన్ని ఇళ్లు మిస్సయ్యే అవకాశం ఉండటంతో పాటు, కొన్నిచోట్ల అధిక జనాభా, మరికొన్నిచోట్ల తక్కువ జనాభా ఉండే ప్రమాదం ఉంటుందని అందువల్ల హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లను నిబంధనలకు అనుగుణంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లను కూడా అవసరానికి మించి 10 శాతం వరకు నియమించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, ఆర్డీవో స్రవంతి, డీఆర్డీఏ పి డి రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

### ఎస్ఐ రామకృష్ణ

**జైనూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)** సిర్పూర్ (యు) రోడ్డు ప్రమాదాల నివారణకై సహకరించాలి ఎస్ ఐ రామకృష్ణ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని ప్రజలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించేవారు కూడా వాహనాలు నడపరాదని హెలిమెంట్లు ధరించి వాహనాలు నడపాలని ఆయన కోరారు మైనర్ యువకులకు వాహనాలు నడపడానికి ఇవ్వవద్దని ఆయన కోరారు. రోడ్డు నిబంధనలు పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపవద్దని,మద్యం గంజాయిలకు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలన్నారు.

# ఓవరాల్ ఛాంపియన్స్‌గా అదిలాబాద్ జిల్లా



### క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్-2025 (సెకండ్ ఎడిషన్) పోటీలలో అదిలాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్స్‌గా ప్రథమ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా క్రీడాకారులు, జిల్లా క్రీడల అధికారి జక్కుల శ్రీనివాస్, కోచ్‌లు, సంబంధిత సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. క్రీడా రంగంలో అదిలాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల మధ్య పోటీ వాతావరణంలో అదిలాబాద్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలవడం విశేషమని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడాకారులు భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సీఎం కప్ పోటీల విజయవంతమైన నిర్వహణలో భాగంగా చేపట్టిన క్రీడా జ్యోతి ర్యాలీలు, ఆన్లైన్ నమోదు ప్రక్రియ, మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీల సమర్థ నిర్వహణ కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఈ విజయానికి క్రీడాకారులతో పాటు కోచ్‌లు, క్రీడా శాఖ సిబ్బంది సమష్టి కృషి కారణమని అభినందించారు. జిల్లా క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని యువత మరింతగా క్రీడల వైపు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్ర ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

**లక్ష్మణచందా, మార్చి 30 (ప్రభాత సమాచారం)** మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన రాంపల్లి వరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న చామనపల్లి సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్ మృతురాతి భర్త రాజేందర్ కు సోమవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారూ.ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లా పేరు నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల బహుమతి ప్రదానోత్సవంలో జిల్లా యువజన క్రీడల అధికారి అష్పాక్ అహ్మద్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి మడావి శేఖు, పీజీడీలు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ప్రజా వాణిలో వచ్చే ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సమా వేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏం. డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఏప్రిల్ 2న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించే గ్రామ సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించాలని, సభలో వచ్చే ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని తెలిపారు.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి





**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాటాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు / 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారుగా 1 వేయి 899 మంది (10 శాతం అదనం తో కూడిన) ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## విషపూజ మహోత్సవ కరపత్రాలు విడుదల

**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

విషు పూజ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా కరపత్రాల విడుదల కార్యక్రమం ఈరోజు స్థానిక శ్రీకృష్ణ దేవాలయం గాంధీ చౌక్ నందు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ సాదం. ఆనంద్ డ.జిందం. గోవర్ధన్ ప్రకాష్, పూదరి జనార్ధన్ మేడారం. ప్రదీప్ నవీన్ అయ్యప్ప సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ కోర్సుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

ఆశ్చర్య కొండా లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీలో హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి పరశురాం నాయక్ తెలిపారు. 2026 28 సంవత్సరం గాను పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అన్ని దుర్యోధన పత్రలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ప్రభుత్వ స్టైఫెండ్ అందించబడుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు చదివించుకోవాలన్నారు.

## జిల్లా సహకార శాఖ ఇంచార్జి అధికారిగా సత్యనారాయణ బాధ్యతల స్వీకారం

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా సహకార శాఖ ఇంచార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మాదా సత్యనారాయణ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో సహకార రంగ అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలు, ప్రస్తుత కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. సహకార సంఘాల బలోపేతానికి, పారదర్శకంగా సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని మాదా సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో సహకార శాఖ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, రైతు సంక్షేమానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.



# అటవీ ఉత్పత్తులు కొనుగోళ్ళు ప్రారంభించాలి

### జిసిసి డిఎం గుడిమళ్ల సందీప్ కుమార్

**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఆధ్వర్యంలో తేనే, మైనం, ఇప్పపువ్వు, ఇప్పగింజలు, చిల్లగింజలు మొదలైన చిన్న తరహా అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయటం ప్రారంభించాలని గిరిజన సహకార సంస్థ (జిసిసి) డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ అధికారులను ఆదేశించారు.గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూరు డివిజన్ ను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోమవారం ఉట్నూర్ డివిజన్ కార్యాలయం లో డివిజన్ లోని మేనేజర్లు, అకౌంటెంట్లు, సిబ్బంది తో సమీక్ష



సమావేశం నిర్వహించారు. గిరిజనుల ఉపాధి అవకాశాలు ఈ చర్యలతో మెరుగుపడతాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేంతవరకు ఎదురు చూడకుండా, వెంటనే సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అనునిత్యం అటవీ ఉత్పత్తుల సేకరణకు కృషి చేయాలని కోరారు. నూతన డీఆర్ డిపోలలో బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు సైతం అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఉద్యోగులు నిధుల దుర్వినియోగానికి పాల్పడినా, సంస్థకు నష్టం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశం లో సీనియర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తారాచంద్, రమేష్, మనోహర్, ఇస్తారి, లక్ష్మణ్, సిబ్బంది లింబారావు, సంతోష్, సునీల్, గోవిందరావు, చందు, సవైరం, సదాషివ్ తదితరులు పాల్గొన్నారు

## అటవీ జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**



అటవీ జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పశుసంవర్ధక శాఖ అటవీ శాఖ సిబ్బందికి జంతువుల రక్షణ తీసుకోవాల్సిన మెలకువలకు సంబంధించి నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ కు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్ కుమార్, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ కుమార్, సైంటిస్ట్ అజయ్ గౌర్, బయాలజిస్ట్ ఎల్లంతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ అప్పయ్య, ఎఫ్ ఆర్వోలు గోవింద్ చంద్ సర్దార్, యోగేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్



**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.బెజ్జూర్ మండలం కుకూడా గ్రామానికి చెందిన సత్తయ్య తనకి అటవీ హక్కు పత్రం మంజూరు కల్పించామని, ఉట్నూర్ మండలం లక్సటిపేట గ్రామానికి చెందిన తొడసం మారుతీ తన వ్యవసాయ క్షేత్రానికి బోర్ వెల్ మంజూరు కొరకు అర్జీ కోరారు. బీంపూర్ మండలం భీమ్ పూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామ ప్రజలకి గొర్రెల లోన్ కల్పించామని అర్జీ కోరారు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం అధికారుల ప్రాధాన్య కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 101 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికలను సమయానికి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రావడం జరుగకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీవో స్రవంతి, డీఆర్డీవో రవీందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డీఎండబ్ల్యూఓ కలీం, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జనగణనతోనే జన కల్యాణం

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
### 'సెన్సస్-2027' ఫీల్డ్ ట్రైనర్ల మూడు రోజుల శిక్షణ ముగింపు
### దేశ భవిష్యత్తు ప్రణాళికలకు గణన అత్యంత కీలకం: కలెక్టర్ వెల్లడి
### డిజిటల్ విధానంలో పకడ్బందీగా వివరాల నమోదుకు ఆదేశం

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. 'జనగణన నుండి జన కల్యాణం' అనే నినాదంతో ఈ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్థానిక టీటీడీసీలో శనివారం ప్రారంభమై సోమవారంతో ముగిసిన 'సెన్సస్–2027' ఫీల్డ్ ట్రైనర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో కలెక్టర్ పాల్గొని ట్రైనర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ గణనలో ప్రతి వ్యక్తి వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇళ్ల జాబితా తయారీ, గృహ గణన సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గణన నిర్వహించే సిబ్బందికి ఫీల్డ్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కల్పించాలని అన్నారు. డిజిటల్ విధానంలో నిర్వహించనున్న ఈ ప్రక్రియలో సాంకేతిక అంశాలపై పూర్తి పట్టు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రా, పర్యవేక్షకులు నలంద ప్రియ, మాస్టర్ ట్రైనర్లు కె. శ్రీహరి బాబు, యువరాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం







- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- రూ.129.25 కోట్లతో ఆసుపత్రి నూతన భవనం
- త్వరలోనే నూతన ఆసుపత్రి భవనంప్రారంభం
- 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పంపిణీ ప్రారంభం
- కేజీబీవీ పాఠశాల సందర్శన
- విద్యార్థుల ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ. డా. శ్రీధర్, ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్ లతో కలిసి ఆసుపత్రిలోని వార్డులు, డయాలసిస్ సెంటర్, ప్రహరీ గోడ, మరమ్మత్తుల నిర్మాణ పనులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు దాదాపు 1 వెయ్యి మంది ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు వైద్య సేవల నిమిత్తం వస్తుంటారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వైద్య పరికరాలు, సదుపాయాలు కల్పించి త్వరలోనే ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎక్స్ రే ద్వారా ప్రతి రోజు దాదాపు 200 మంది సేవలు పొందుతున్నారని, ప్రజలకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందించడం జరిగిందని తెలిపారు. 1 సంవత్సరం పాటు ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించేందుకు, అవసరమైన మందులు, శస్త్రచికిత్స సేవలు, నాణ్యమైన ఆహారం అందించే దిశగా కార్యచరణ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో అధిక సంఖ్యలో ప్రసవాలు జరగడం సంతోషంగా ఉందని, వర్షాకాలంలో గర్భిణులకు ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. తదనంతరం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్ లతో కలిసి ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం, హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణుల వైద్య ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా వివరించాలని తెలిపారు. మహిళల సంబంధిత వ్యాధులు, మహిళా సంఘాలకు అన్ని రకాల వైద్య పరీక్షలు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా చేయించడం జరుగుతుందని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్, ఇతర క్యాన్సర్లు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా వ్యాధినిరోధక శక్తి పెంపొందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు భాగస్వామ్యం చేస్తూ తమ ఆడపిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో అసంక్రమణ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, చికిత్సలు అందించడం, అవగాహన కలిగించడమే కాకుండా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలకుండా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి.బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించడంతోపాటు క్షయ వ్యాధి నియంత్రణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుబాటులో ఉన్న పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాలలో సైతం అనుమానిత వ్యక్తులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించి వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్యుల సూచన మేరకు క్షయ వ్యాధిగ్రస్తులు వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు మందులను వినియోగించాలని తెలిపారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులతో పాటు పోలియో, ఇతర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యాధులను గుర్తించి, సరైన చికిత్స అందించడం కొరకు ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, వైద్యాధికారి డా స్నేహిత, సి హెచ్ ఓ లు వెంకటేశ్వర్లు, నామ్ దేవ్, దీక్షిత రాణి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో ఐపీఎల్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు



- 10 మంది నిందితుల అరెస్ట్
- బృందావన్ కాలనీలో ఆకస్మిక దాడి..
- నగదు, ఫోన్లు, బైక్‌లు స్వాధీనం
- తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు ఆశ చూపి మోసం చేస్తే కఠిన చర్యలు
- సీఐ బండారి రాజు హెచ్చరిక



**ఇచ్చోడ, మార్చి 30 (ప్రభాత సమాచారం):**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముఠాను ఇచ్చోడ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని బృందావన్ కాలనీలో గుట్టుచప్పుడు కాకుండా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 10 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి, వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బండారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఎంప్లాయీస్ కాలనీకి చెందిన గొలుసుల విజయ్ అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి చిట్టీల రూపంలో ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ఇచ్చోడ పోలీసులు, బృందావన్ కాలనీలోని సదరు ప్రాంతంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ప్రధాన నిర్వాహకుడు విజయ్‌తో పాటు బెట్టింగ్‌లో పాల్గొంటున్న దండుగుల మురళి, జాదవ్ రాము, కాంబ్లే ఆకాష్, సీడం రవి, కాంబ్లే రాజ్‌కుమార్, కాంబ్లే అరుణ్, దాసన్న దేవాల, కాంబ్లే శశి కుమార్, సీపెల్లి శ్రీనివాస్ అనే వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి పోలీసులు 3 మోటార్ సైకిళ్లు, 9 మొబైల్ ఫోన్లు మరియు రూ. 4,470 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ బండారి రాజు మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ సీజన్ నడుస్తుండటంతో, అమాయక ప్రజలను మోసం చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో కొంతమంది బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చిట్టీల రూపంలో గానీ, ఆన్‌లైన్ యాప్స్ ద్వారా గానీ, ఇతర ఏ మార్గాల్లోనైనా బెట్టింగ్ నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని ఎంజెపి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విగ్నేష్ అనారోగ్యానికి కారణమైన ప్రిన్సిపల్ పై చర్య తీసుకోవాలని ఏబీవీపీ సోమవారం జెసికి ఫిర్యాదు చేశారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిపై కొందరు ర్యాగింగ్ చేసి అనారోగ్యానికి గురి చేశారని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏవీవీపీ నిర్మల్ కన్వీనర్ శశిధర్ వినతిపత్రం సమర్పించారు రకములు ఏబీవీపీ విద్యార్థులున్నారు.

## ఇందిరమ్మ కాలనీ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

**తాండూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**



ఇందిరమ్మ కాలనీ వాసుల సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ డి మనోజ్ అన్నారు.మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన ఇందిరమ్మ కాలనీని సోమవారం పరిశీలించారు. 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందివ్వగా నేటి వరకు ఆ కాలనీలో విద్యుత్, మంచినీటి సమస్య అందుబాటులో లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం ఎవరు చేపట్టలేదని బాధితులు వెల్లడించారు. నివేదికను తయారుచేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వివరించారు. ఆయన వెంట తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ ఆకుల వెంకటేష్, విద్యుత్ శాఖ ఏఈ జాన్, ఎంపీవో అనిల్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎజాజోద్దీన్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తోపాటు, ఇతర అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.







# గిరిజన క్రీడాకారులకు హైదరాబాద్ విహారయాత్ర

**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో ప్రతిభను కనబర్చి బంగారు పథకాలు సాధించిన జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల, క్రీడా పాఠశాల విద్యార్థులకు అరుదైన అవకాశం దక్కింది. వారిని ప్రభుత్వం హైదరాబాద్‌కు విహారా యాత్రకు తీసుకెళ్ళింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో విద్యార్థులు హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. నెహ్రూ జూ పార్క్ లో వివిధ రకాల జంతు జాలాలను విద్యార్థులకు చూపించారు. లంబిని పార్క్ బోట్ లో విహరించిన విద్యార్థులు ఆనందం తో కేరింతలు కొట్టారు. రవీంద్ర భారతిలో జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ఆలకించారు. ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తో కలిసి ఫోటోలు దిగారు. హైదరాబాద్ అందాలను చూసి విద్యార్థులు మైమర్చి పోయారు. 2025-26 సంవత్సరానికి సీఎం కప్ క్రీడాపోటీల్లో జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు ఖోఖో, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్ లలో ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పథకాలు సాధించారు.

# ప్రయివేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు



## మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రయివేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రజలు ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రత్యేక ప్రణాళికల 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాంతినగర్ లోని పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్లో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. దీనికి మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు చైర్పర్సన్ను కలిసి వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తన వంతుగా ఆశాలకు సహకారం అందిస్తానని చైర్పర్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలతో స్పెషలిస్ట్ వైద్యులతో శిబిరాలను నిర్వహించి వారికి వైద్య సేవలను అందిస్తుందన్నారు. పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రయివేట్కు ధీటుగా ఉందని, ఇక్కడ పరిశుభ్రత, వైద్యుల తీరు బాగుందని కొనియాడారు. డబ్బులున్న వారు ప్రయివేట్ వైద్యం చేసుకుంటారని.. అదే కూలీ పనులు చేసుకునే వారికి ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయివేట్లో లభించే అన్ని రకాల టెస్టులు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ డాక్టర్ సాధన, స్థానిక కౌన్సిలర్ నజీర్,శ్రీకాంత్ స్పెషలిస్ట్ వైద్యులు సందీప్ కుమార్, దీపక్, ఆస్పత్రి నర్సింగ్ ఆఫీసర్ చంద్రకళ, సీఓ నవీన్ కుమార్, నాయకులు బండారి సతీష్, ,మనోజ్, తౌఫిక్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## అన్నదాతలకు గుడ్ న్యూస్

# గడ్డి మందును నిషేధిస్తూ తీర్మానం

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
తెలంగాణలో పారాక్వాట్ డైక్లోరైడ్(గడ్డి మందు)ని నిషేధించాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. రైతులు వ్యవసాయానికి వాడుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ ప్రమాదకరంగా మారిందని.. అందుకే తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సభ్యులకు మంత్రి వివరించారు. ఇది ప్రాణాంతక రసాయనమని.. దీన్ని అనేక దేశాల్లో నిషేధించారని తెలిపారు. పారాక్వాట్ డైక్లోరైడ్ వాడడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలతో రైతులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వాడి అనేక మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. సుస్థిర సేంద్రీయ వ్యవసాయ లక్ష్యాలకు ఇది అడ్డుగా మారిందని దీని తయారీ, వాడకం, రవాణా, దిగుమతి ఇలా అన్ని విధాలుగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. గడ్డి మందుని నిషేధించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తూ శాసనసభలో తీర్మానం చేశారు.



# అవార్డులు అధికారుల కృషికి కొలమానాలు

**ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు**
**నిర్మల్ జిల్లాకు రెండు 'స్కోచ్' అవార్డులు రావడం గర్వకారణం**
**మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
**పొనికివనం, అమ్మ రక్షిత కార్యక్రమాలపై మంత్రి ప్రశంసల జల్లు**

**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
అవార్డులు అధికారుల కృషికి కొలమానాలని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటీవలే నిర్మల్ జిలాకు రెండు స్కోచ్ అవార్డులు లభించినందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు లభించడం ఎంతో గర్వకారణం అని మంత్రి ప్రశంసించారు. పొనికివనం, ఏర్పాటు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు అధికారులను మెచ్చుకున్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తూ, మార్గ నిర్దేశం చేసిన సీఎం, మంత్రి జూపల్లి, సీతక్క, దామోదర రాజనరసింహలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో డిఆర్డిఓ విజయ లక్ష్మి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్ ఉన్నారు.

